## విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన పోలీస్ అమరులకు నివాళ్లు



మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు 2లో..




# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శనివారం 22, అక్టోబర్, 2022 | 16 పేజీలు


# లాభాల బంతి

- సంప్రదాయ పంటల సాగుకు స్వస్తి
- ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి
- తక్కువ పెట్టుబడి రూ. లక్షల్లో లాభసాటి
- ఆదర్శంగా నిలుస్తున్న ఉమ్మడి వరంగల్ జిల్లాల రైతులు
- పంటల మార్పిడి మేలంటున్న వ్యవసాయాధికారులు

**ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్ :** వ్యవసాయ రంగంలో వస్తున్న అధునిక పద్ధతులను అవలంభిస్తూ రైతులు లాభాల బాట పడుతున్నారు. సంప్రదాయ పంటల సాగుకు స్వస్తి పలికి, ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులు దృష్టి సారిస్తున్నారు. అధిక పెట్టుబడులు పెట్టి పంట దిగుబడులు రాక, నష్టాల ఊబిలో కూరుకు పోకుండా వ్యవసాయాధికారుల సూచనలు, సలహాలను పాటిస్తూ వ్యవసాయంలో ప్రత్యామ్నాయ పంటల పై మొగ్గు చూపుతున్నారు. అందులో భాగంగా ప్రత్యామ్నాయ పంట అయిన బంతి పూల తోటలను సాగు చేస్తూ, రైతులు రూ. లక్షల్లో లాభాలు గడిస్తున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాల రైతులు బంతి పూల తోటలు సాగు చేస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్న వారి పై 'వార్త' ప్రత్యేక కథనం...

2 లో..



# మానుకోటకు మద్యం లింకులు

- మహబూబాబాద్ జిల్లాకు ఢిల్లీ లిక్కర్
- ఆ ప్రజాప్రతినిధికి ముఖ్య కార్యదర్శి ఎవ్వరు
- మానుకోటలో ప్రకంపనలు

ప్రభాతవార్త, ప్రతినిధి, మహబూబాబాద్: ఢిల్లీ లిక్కర్ స్కాం అటు తిరిగి ఇటు తిరిగి మానుకోటవైపుగా రావడం పట్ల ఈ ప్రాంతంలోని ప్రజలు ఆశ్చర్యంతో పాటు ఇది నిజమా అనే అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటివరకు రాష్ట్రరాజదానికే పరిమితమైన ఈ లిక్కర్ స్కాం మారుమూల గిరిజనజిల్లాకు కూడా ఈ మరక అంటడం చూస్తుంటే ఇందులో ఇంకా ఎంతమంది కీలకవ్యక్తులు ఉన్నారో అనే అభిప్రాయం వ్యక్తమవుతుంది.



## రాష్ట్ర స్థాయి క్రీడల్లో రాణించిన ఆశ్రమ పాఠశాల విద్యార్థినులు



8లో..

అభినందించిన పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు దివ్యశ్రీ

## పులి చర్మం కేసులో ఆరుగురు నిందితుల అరెస్ట్



16 లో..

భూపాలపల్లి, అక్టోబర్ 21, ప్రభాతవార్త : చిరుతపులి చర్మంను విక్రయిస్తున్న ఆరుగురు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ జే సురేందర్‌రెడ్డి తెలిపారు. పట్టణంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా పరిధిలో వన్య ప్రాణుల వేటను నిరోధించటం కోసం, వన్యప్రాణి సంరక్షణకు అటవీశాఖ సమన్వయంతో ఎస్పీ సురేందర్‌రెడ్డి ఆదేశాలతో

# పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమం

*పరకాల, అక్టోబర్ 21, ప్రభాతవార్త*

పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం పరకాల పోలీస్ స్టేషన్‌లో విద్యార్థిని విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు ఉపయోగిస్తున్న టెక్నాలజీ గురించి, రిసెప్షన్, స్టేషన్ రైటర్, విహెచ్ఎఫ్ సెట్, టెలికాన్ఫరెన్స్, ఆన్‌లైన్ ఎఫ్ఐఆర్, పార్టు మ్యాప్, ఆయుధాలు భద్రపుచు రూమ్ , 9 ఎంఎంపిస్టల్, కార్బన్, ఏకే 47వేపాన్, ఇతర ఆయాధాల గురించి, టీఎస్‌కాప్ అందులో ఉన్నప్యూచర్స్ గురించి, సీసీ కెమెరాల కమాండ్ కంట్రోల్ రూమ్, మైనర డ్రైవింగ్ చేయవద్దని, మోటర్ వాహనాల చట్టాల వివిధ రకాల బందోబస్తు గురించి, విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించారు. పోలీస్‌స్టేషన్ ఆవరణ చూసి విద్యార్థిని విద్యార్థులు మంచి ఆహ్లాదకరంలో




పరిసరాలు శుభ్రంగా ఉన్నాయని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ జూపల్లి శివరామయ్య మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల కార్యక్రమాలలో భాగంగా విద్యార్థులకు పోలీసుల విధుల గురించి, వినియోగిస్తున్న టెక్నాలజీ గురించి, పోలీస్‌స్టేషన్‌లో ఉండే వివిధ విభాగాల గురించి, 5ఎస్ అమలు చేస్తున్న విధానం గురించి, పోలీస్ అమరవీరుల చేసిన త్యాగాల గురించి అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. పోలీసు అమరవీరులను స్మరించు కుంటూ పోలీసులు అమర వీరుల సంస్మరణ దినోత్సవం నిర్వహించు కుంటామన్నారు. ప్రజా శ్రేయస్సు, శాంతి భద్రతలే లక్ష్యంగా ముందుకు వెళుతున్నారన్నారు. ఎవరికి ఏ సమస్య వచ్చినా పోలీసులు తమ ప్రాణా లను లోడ్డి విధులు నిర్వ హిస్తున్నారని, పోలీసులకు ప్రజల సహకారం చాలా అవసరం అన్నారు. పోలీసులు అండగా ఉంటూ అనేక రకాలుగా వారిని ఆదు కుంటామన్నారు. పోలీసులు పడుతున్న కష్టాన్ని శ్రమను గుర్తిస్తే వారికి అదే సంతోషం ఇస్తుందన్నారు. విద్యార్థులు, సమా జంలో ఉన్న ప్రజలు క్రమశిక్షణతో మెలిగేందుకు అవగాహన సదస్సులు కల్పిస్తున్నామని తెలిపారు.

## జయ నర్సింహారెడ్డి దశదిన కార్యక్రమంలో పాల్గొన్న రాజనాల

*ప్రభాతవార్త, పోచమ్మమైదాన్*



గ్రేటర్ వరంగల్‌లోని తూర్పు నియోజకవర్గం 13వ డివిజన్‌లోని టీచర్స్ కాలనీకి చెందిన కేఎంసీ ఫిజికల్ డైరెక్టర్ తుమ్మ ప్రభాకర్ రెడ్డి సోదరుని కుమారుడు జయ నర్సింహారెడ్డి, ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది. శుక్రవారం దశదిన కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, అనంతరం కన్నీటి శోక సముద్రంలో ఉన్న వారి కుటుంబ సభ్యులను ఆత్మీయంగా పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుల రాజనాల శ్రీహరి. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు తుమ్మ శ్రీధర్ రెడ్డి, తుమ్మ సాయిరెడ్డి, వారి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ విద్యార్థుల నిరసన

*ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు21, ప్రభాతవార్త:*

ఏబీవీపీ కేయూ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం యూనివర్శిటీ విద్యార్థి వ్యతిరేక నిర్ణయాలకు పరిపాలన భవనం ముందు నిరసన వ్యక్తంచేశారు. ఈసందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మాచర్ల రాంబాబు మాట్లాడుతూ విద్యార్థులు తమ సమస్యలను యూనివర్శిటీ అధికారులకు తెలియచేయాలంటే పోలీస్‌స్టేషన్‌లో అనుమతి తీసుకోవాల్సిన పరిస్థితి దాపురించిందని, అధికారుల చేతకాని తనంవల్లనే యూనివర్శిటీ నిత్యం సమస్యలతో కొట్టుమిట్టాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్శిటీ ఇన్‌చార్జి నిమ్మల రాజేష్, సతీష్, భార్గవ్, వంశీ, సురేష్, ప్రశాంత్, వినయ్, మనోజ్, మారుతి, అశ్విత్, సాయి, రమ్య, ఉమ, పల్లవి తదితర పీజీ విద్యార్థులు పాల్గొన్నారు.

## మునుగోడులో ఋషిగంపల ఆంజనేయులుగౌడ్ ప్రచారం

*లింగాలఘణపురం, అక్టోబరు 21, ప్రభాతవార్త:*



మునుగోడు నియోజకవర్గ ఉప ఎన్నికల్లో భాగంగా సారంపేట గ్రామ ఇన్‌చార్జిలు ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి ఆదేశానుసారం టీఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని లింగాలఘణపురం మండలానికి చెందిన టీఆర్ఎస్ నాయకులు, జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఋషిగంపల ఆంజనేయులుగౌడ్ శుక్రవారం ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా టీఆర్ఎస్‌పార్టీ అభ్యర్థి గెలిపించాలని వారు కోరారు. ప్రచార కార్యక్రమంలో టీఆర్ఎస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అప్పులబాధతో రైతు ఆత్మహత్య

*రఘునాథపల్లి, అక్టోబరు 21, ప్రభాతవార్త:*



మండలంలోని శివాజీనగర్‌కు చెందిన సింగారపు రాజు(39) వ్యవసాయ పనుల నిమిత్తం చేసిన అప్పులు తీరక శుక్రవారం పురుగుల మందుసేవించగా కుటుంబ సభ్యులు, చుట్టుపక్కలవారు 108కు సమాచారం ఇచ్చారు. జనగామలోని జిల్లా ఆస్పత్రిలో ప్రాథమిక చికిత్స అనంతరం వరంగల్ ఎంజీఎంకు తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడని అతని సోదరుడు సింగారపు ప్రశాంత్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. మృతునికి భార్య, కొడుకు, కూతురు ఉన్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ ఎన్.వీరేందర్ తెలిపారు.

## మిషన్ భగీరథ నీళ్లు అందించాలి

*దుగ్గొండి, అక్టోబర్ 21, ప్రభాతవార్త*

మిషన్‌భగీరథ పైప్‌లైన్ వేసి ప్రజలకు నీరందించాలని మండలంలోని వెంకటాపురం రామయ్యపల్లి గ్రామంలో శుక్రవారం గ్రామస్తులు రోడ్డుపైన ధర్నా చేశారు. ఈ సందర్భంగా హింగ్యా రామారావు మాట్లాడుతూ గ్రామంలో పైప్‌లైన్ వేసి ట్యాంక్‌కు కలిపి గ్రామ ప్రజలకు నీరందించాలన్నారు. ప్రతి ఇంటికి నీరందేలా చేయాలన్నారు. గ్రామస్తులు, మహిళలు ప్లేకార్డులతో దర్నా చేశారు. నీటి కోసం మహిళలు కిలో మీటర్‌కు వెళ్లి నీరు తెచ్చుకుంటున్నామన్నారు. నీటి కోసం ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే పైప్‌లైన్ వేసి మిషన్ భగీరథ నీరందేవిధంగా చేయాలన్నారు. ధర్నాతో వాహనాలకు అంతరాయం కలిగిందన్నారు. ఈ కార్యక్రమంలో శంకర్ గోపాల్‌రావు, రమేష్, మీనాబాయి. ఉపేంద్ర, సుజాత,



నిర్మళ, రాణి, కవిత, సబిత, రమ తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు



## పోలీస్ అమరవీరుల త్యాగం మరువనిది

### - ఏసీపీ డి.రఘుచందర్

*స్టేషన్‌ఘన్‌పూర్, అక్టోబరు 21, ప్రభాతవార్త:*



పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్టేషన్‌ఘన్‌పూర్ పోలీసుల ఆధ్వర్యంలో డివిజన్‌కేంద్రంలోని శివాజీవిగ్రహం నుంచి గాంధీ సెంటర్ వరకు శుక్రవారం సాయంత్రం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏసీపీ డి.రఘుచందర్ మాట్లాడుతూ విధినిర్వహణలో భాగంగా అమరులైనటువంటి పోలీసుల సేవలు మరువలేనివన్నారు. పోలీస్ అనే వ్యక్తి మిగతా ఉద్యోగస్తులలా కాకుండా 24గంటలు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండవలసిన కఠోరమైన ఉద్యోగమన్నారు. ప్రజల రక్షణే బాధ్యతగ ఉద్యోగం చేయాల్సి ఉంటుందని అలాగే విధి నిర్వహణలో దేశాల మధ్య యుద్ధం జరిగినప్పుడు ఎంతోమంది జవాన్లు తమయొక్క ప్రాణాలను కోల్పోయారని పేర్కొన్నారు. దేశాన్ని రక్షించడంలో భాగంగా ఉగ్రవాదులతోయుద్ధం చేసి ప్రాణాలు కోల్పోవడం జరుగుతుందని తెలిపారు. ఈసందర్భంగా అమర పోలీసులను కొవ్వొత్తుల ర్యాలీతో సంస్మరణం చేసుకోవడం జరుగుతుందని తెలియచేశారు. కార్యక్రమంలో సీఐ అల్లె రాఘవేందర్, ఎస్ఐ బి.శ్రావణ్‌కుమార్, ఏఎస్ఐ రాజమౌళి, పోలీస్‌సిబ్బంది, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, వ్యాపారస్తులు, ప్రజలు పాల్గొన్నారు.

## పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొన్న జిల్లా ఎండి సాధిక్

*మామునూరు, అక్టోబర్ 21 ప్రభాతవార్త :*



భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం హన్మకొండ జిల్లా అధ్యక్షుడు ఎండి సాధిక్ గురువారం రాత్రి జరిగిన ప్రభుత్వ చీఫ్ విప్ వినయ్ భాస్కర్ యొక్క కుమారుడు, కూతురు కృషినవ్, కృషిక లకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేసి వేడుకల్లో పాల్గొన్నారు. కార్మికులకు తనదైన శైలిలో అండదండలు అందించడంలో వినయన్న మందంజలో ఉంటాడని కార్మికలోకం ఆశిస్సుల ఎల్లవేలలా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్మక నాయకులు పలువురు పాల్గొన్నారు.

## కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో స్వచ్ఛత అభియాన్ 2.0 ర్యాలి

### ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డాక్టర్ ఎన్ రాజన్న

*మామునూర్, అక్టోబర్ 21, ప్రభాతవార్త:*




ఖిలా వరంగల్ మండలం మామునూరు కృషి విజ్ఞాన కేంద్రం డాక్టర్ ఎన్.రాజన్న ప్రోగ్రాం కో ఆర్డినేటర్ హెడ్ ఆధ్వర్యంలో స్వచ్ఛత అభియాన్ ర్యాలి నిర్వ హించారు. ర్యాలిలో డాక్టర్ రాజన్న మాట్లాడుతూ ఈ స్వచ్ఛత అభియాన్ ర్యాలి ద్వారా గ్రామ ప్రజలకు పరిసరాల పరిశుభ్రతపై అవాగహన కల్పించారు. అలాగే పర్యావరణం కాపాడుకోవడం వలన మనం ఏవిధమైన మనుగడ సాధించవచ్చు అనే విషయాన్ని క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆర్ అరుణ జ్యోతి గృహ విజ్ఞాన శాస్త్రవేత్త, ఉమా అంగన్వాడి టీచర్ ,నాన్ టీచింగ్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

పరకాల వార్త

# పోలీసులు లేని సమాజాన్ని ఊహించలేము

## బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు డాక్టర్ మడికొండ శ్రీను






**పరకాల, అక్టోబర్ 21, ప్రభాతవార్త**

పోలీసులు లేని సమాజాన్ని ఊహించలేమని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు డాక్టర్ మడికొండ శ్రీను అన్నారు. శుక్రవారం పరకాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పోలీస్ అమరవీరుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మడికొండ శ్రీను మాట్లాడుతూ అన్ని స్థాయిలకు చెందిన పోలీసులు వారి వ్యక్తిగత స్వేచ్ఛను త్యాజించి సమాజానికి అసాధారణమైన సేవలందిస్తుండటం వల్లనే నేడు సమాజం శాంతియుతంగా వర్ధిల్లుతోందని చెప్పారు. ప్రజల రక్షణ, భద్రత పట్ల భరోసా కల్పిస్తూ బాధ్యతాయుతంగా విధులను నిర్వర్తిస్తుండటం వల్లనే సమాజంలో శాంతియుతవాతావరణం నెలకొని అభివృద్ధిలో శరవేగంతో ముందుకు సాగుతున్నాయన్నారు. పోలీసులు శాంతిభద్రత విధులకు పరిమితం కాకుండా సామాజిక కార్యక్రమాల నిర్వాహణతో రాష్ట్రానికే స్ఫూర్తిగా నిలుస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బొచ్చు వినయ్, మార్కెట్ చైర్మన్ బండి సారంగపాణి, మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, సమన్వయ కమిటీ సభ్యులు పావుశెట్టి వెంకటేశ్వర్లు, పిఏసిఎస్ మాదారం చైర్మన్ నల్లెల లింగమూర్తి, వైస్ చైర్మన్ చందుపట్ల రాజేందర్‌రెడ్డి, వక్ఫ్‌బోర్డు చైర్మన్ జలాలోద్దిన్, కౌన్సిలర్లు బండి రాణి, సదానందంగౌడ్, ఏకు రాజు, డైరెక్టర్లు పంచగిరి శ్రీనివాస్, చెరిపెల్లి సునీత, శంకర్, నక్క చిరంజీవి, పట్టణ ప్రధాన కార్యదర్శి ఉపాధ్యక్షులు మేర్గు శ్రీశైలంగౌడ్, దుంపేటి నాగరాజు, మైనార్టీ సెల్ అధ్యక్ష కార్యదర్శులు బియాబాని, ఆల్తాఫ్, ఎస్సీ సెల్




ప్రధాన కార్యదర్శి కోశాధికారి బొచ్చు జెపి, రాజారమేష్, వివిధ వార్డు అధ్యక్షులు ఏరుకొండ అవినాష్, బొట్ల నరేష్, సోషల్‌మీడియా బండి రమేష్‌గౌడ్, శివకృష్ణ, హరిబాబు, విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది, పాల్గొన్నారు.

# లయన్స్‌క్లబ్ సహకారంతో అన్నదాన కార్యక్రమం



**రాయపర్తి, అక్టోబర్ 21, ప్రభాతవార్త**

లయన్స్ క్లబ్ వారి సహకారంతో మండలంలోని ఊకల్ గ్రామంలో శుక్రవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మాజీ ఎంపిపి నాగపూరి రాంబాబు కుమార్తె ఐతగోని నిఖిత- రవిల మొదటి వివాహ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా లయన్స్‌క్లబ్ వారి సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షుడు రెంటాల గోవర్ధన్‌రెడ్డి, టిఆర్ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు ఎండి.నయీమ్, లయన్స్‌క్లబ్ అద్యక్షుడు బిల్లా సుభాష్‌రెడ్డి, మండల అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్‌గౌడ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# పోలీసు అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివి




**రాయపర్తి, అక్టోబర్ 21, ప్రభాతవార్త**

తమ విధి నిర్వాహణ కోసం తమ కుటుంబాలను సైతం లెక్కచేయకుండా అమరులైన పోలీసుల త్యాగాలు వెలకట్టలేనివని రాయపర్తి ఎస్ఐ బండారి రాజు అన్నారు. శు క్రవారం పోలీసుల అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా పోలీస్టేషన్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు కొవ్వత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ బండారి రాజు, కానిస్టేబుల్ తుళ్ల సంపత్, బొట్ల రాజు, కత్తుల శ్రీనివాస్, చిదురాల రమేష్, లక్ష్మణ్, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పీటిక ప్రతులు ఎస్ఐకి అందజేత

**చెన్నారావుపేట, అక్టోబర్ 21, ప్రభాతవార్త**



భారత రాజ్యాంగ పీటిక ప్రతులను స్థానిక యువకులు శుక్రవారం తోట మహేందర్‌కు అందించారు. రాజ్యాంగం ప్రకారం మరింత సుపరిపాలన ప్రజలకు అందాలనే లక్ష్యంతో చెన్నారావుపేట నెంబర్ వన్ కాలనికి చెందిన షెడ్యూల్ కులాలనాయకులు నర్మెట్ట యాదగిరి, సాదు నర్సింగరావులు పోలీస్టేషన్‌లో ఎస్ఐకి అందించి పలు విషయాలపైన విన్నవించుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి పౌరుడు భారత రాజ్యాంగంపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. తమవంతు బాధ్యతగా హక్కులు పొంది బాద్యతలను నెరవేర్చాలన్నారు. అలాగే నేటి యువతరం వీటిపై అవగాహన పెంచుకొని సుపరిపాలనకు సహకరించాలన్నారు.

# అవగాహన కల్పిస్తూ ప్రజలను చైతన్యవంతం చేయాలి

## వైస్ ఎంపిపి కృష్ణారెడ్డి




**చెన్నారావుపేట, అక్టోబర్ 21, ప్రభాతవార్త**

సమాజంలో జరుగుతున్న వివక్షత ఇతర దురాచారాలు, వేదింపులపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ వారిని అప్రమత్తం చేయాలని వైస్ ఎంపిపి కంది కృష్ణారెడ్డి అన్నారు. ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ మహిళా శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో మానవ అక్రమ రవాణాపై స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అంగన్‌వాడీ టీచర్లకు రెండు రోజుల శిక్షణా కార్యక్రమం శుక్రవారం ఏర్పాటు చేశారు. ఇందులో ముఖ్య అతిథిగా పాల్గొన్న వైస్ ఎంపిపి మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానం ఎంతో వేగంగా చెందుతున్న నేటి రోజుల్లో దానికి అనుగుణంగానే నేరాలు పెరుగుతున్నాయన్నారు. మారకద్రవ్యాలకు అలవాటు పడి ఎంతో మంది విలువైన జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారన్నారు. అంతేగాక జల్సాలకు ఇతర అసాంఘీక కార్యక్రమాలకు ఆకర్షితులు అవుతున్నారన్నారు. దీనిపై అంగన్‌వాడి టీచర్లు తమవంతు బాధ్యతగా ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పికోఆప్షన్ సభ్యులు ఎండి రఫి, సూపర్‌వైజర్లు వాసంతి, రాద, కోఆర్డినేటర్ సురేష్, శ్రావ్య, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## వయోవృద్ధుల సంక్షేమానికి కృషి చేయాలి

**చెన్నారావుపేట, అక్టోబర్ 21, ప్రభాతవార్త**



వయస్సు పైబడిన వృద్ధుల సంక్షేమానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని వినియోగదారుల జిల్లా సంక్షేమ సంఘం బాధ్యుడు యుగంధర్ అన్నారు. ఈ మేరకు మండల కేంద్రం చెన్నారావుపేటలో ఈగ సత్యనారాయణ అధ్యక్షతన శుక్రవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ వయోవృద్ధుల సంక్షేమ చట్టాలు సమర్ధవంతంగా అమలు కావాలన్నారు. ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి స్థానిక వైద్యాధికారి ఉషారాణితో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తోట ఆనందం, ఉపేంద్రచారి, నర్సింహాచారి, భూక్య సాంబయ్య, చిట్టె లింగయ్య, నాగయ్య, కొమ్మాలు, ఉప్పలయ్య, నారాయణరెడ్డి, సాయిలు, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాల రాస్తారోకో

## సీఏపై చర్యలు తీసుకోవాలని ధర్నా



**ఖానాపురం, అక్టోబర్ 21, ప్రభాతవార్త**

మహిళా సంఘాల సభ్యుల డబ్బులు అక్రమంగా వాడుకున్న సీఏపై చర్యలు తీసుకోవాలని మా డబ్బులు మాకు ఇప్పించాలని కొత్తూరు మహిళా సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని నర్సంపేట మహబూబాబాద్ ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించారు. సుమారు గంటకు పైగా ధర్నా నిర్వహించడంతో వాహనాలు ఎక్కడికక్కడ స్థంబించి పోయాయి. సభ్యులు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. కొత్తూరు గ్రామంలో 43 మహిళా సంఘాలు ఉండగా 22 మహిళా సంఘాల నుండి సభ్యులకు తెలియకుండా సీఏ 13లక్షల రూపాయలను తమ సొంతానికి వాడుకుందని అన్నారు. సభ్యులు వాళ్ల తీసుకున్న రుణాలను చెల్లించాలని బ్యాంక్ మేనేజర్ తమ సొంత ఖాతాలను కూడా బ్లాక్ చేశారని తమ అవసరాల నిమిత్తం డబ్బులు తీసుకోకుండా ఇబ్బంది పడుతున్నామని బాదితులు తెలిపారు. పలుమార్లు ఈ విషయంపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా కూడా పట్టించుకోవడం లేదని మండల ఏపిఎం కూడా సీఏకు అనుకూలంగా మాట్లాడుతున్నారని అందువల్లే తమకు న్యాయం జరిగేదాక దర్నా నిర్వహిస్తామని తెలిపారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ అక్కడికి చేరుకొని తమకు న్యాయం జరిగేలా చేస్తానని హామి ఇచ్చిన కూడా ధర్నాను కొనసాగించడంతో కొద్ది సేపు పోలీసులకు, సంఘ సభ్యులకు వాగ్వివాదం జరిగింది. ధర్నా వల్ల వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని ధర్నాను విరమింప చేయాలని ఎస్ఐ సూచించడంతో సంఘ సభ్యులు ధర్నాను విరమింప చేశారు.

### ఆరు నెలల సమస్యను గంటలో పరిష్కరించిన ఎస్ఐ....



గత ఆరు నెలలుగా మహిళా సంఘాల సభ్యులు డబ్బులు వాడుకొని తిరిగి ఇవ్వకుండా కాలయాపన చేస్తూ సభ్యులను ఇబ్బంది పెడుతుండటం సమంజసం కాదని సీఏను మందలించారు. గ్రామ పెద్దల సమక్షంలో సంఘ సభ్యులకు ఇవ్వాల్సిన డబ్బులను లిఖిత పూర్వకంగా రాసివ్వాలని సూచించడంతో గ్రామ పెద్దల సమక్షంలో సీఐ మహిళా సంఘాల సభ్యులకు జనవరి 20లోగా సంఘ సభ్యులకు ఇవ్వాల్సిన 13లక్షల రూపాయలను ఇస్తానని లిఖిత పూర ్వకంగా రాసివ్వడంతో మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్తులు శాంతించి తమ సమస్యలను పరిష్కరించిన ఎస్ఐకి పలువురు అభినందనలు తెలిపారు.

# బీసీల కులగణన చేపట్టాలి



ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 21, ప్రభాతవార్త: కాకతీయ యూనివర్శిటీ శుక్రవారం కులగణన తోనే సామాజిక న్యాయం జనాభా గణన సెన్సెస్‌లో బీసీల అంశాన్ని చేర్చాలని డిమాండ్‌తోప్రధానమంత్రికి కోటి ఉత్తరాల కార్యక్రమం ప్రముఖ సామాజిక వేత్త డాక్టర్ పరికిపండ్ల అశోక్ ఆధ్వర్యంలో దేశవ్యాప్త ఉద్యమం జనాభా గణన సెన్సెస్‌లో బీసీల అంశాన్ని చేర్చాలని దేశవ్యాప్త కోటి ఉత్తరాల ఉద్యమ కార్యక్రమంలో భాగంగ కాకతీయ యూనివర్శిటీ వద్ద జరిగిన గేట్ మీటింగ్‌లో కళాశాలకు వెళ్లే విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఆచార్యులతో ప్రధానమంత్రికి ఉత్తరాలు రాయించి పోస్ట్‌డబ్బాలో వేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సామాజికవేత్త డాక్టర్ పరికిపండ్ల అశోక్ మాట్లాడుతూ బీసీల లెక్క తేలితేనే రాజ్యాంగపరంగా మాకు రావాల్సిన హక్కు సంక్రమించబడుతుందని, అందుకే ఒక సామాజిక బాధ్యతగా ఉద్యమ రూపంలో ప్రధానమంత్రి దివ్యసన్నిధికి మన సవినయ విన్నపం-దేశవ్యాప్త కోటి ఉత్తరాల ఉద్యమం అని, రాజ్యాంగం ప్రకారం మేము ఎంతో మాకు అంత అనే నినాదాన్ని బలంగా వినిపిస్తూ మా ఆకాంక్షను తెలియచేశారు. కార్యక్రమంలో కులగణన ఉద్యమ నాయకులు విశ్రాంత ఎంపీడీవో గుల్లెపల్లి విద్యాసాగర్, విశ్రాంత ఇంజనీర్ ఆడెపుసుధాకర్, డక్టార్ ఆడెపు రాజేంద్రప్రసాద్, డాక్టర్ ప్రభాకర్, డాక్టర్ జోసఫ్, ఆచార్య వీరేశం, రమణయ్య, సాగర్‌లతోపాటు విశ్వవిద్యాలయ విద్యార్థులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల కమిటీ ఎన్నిక

ఖానాపురం, అక్టోబర్ 21, ప్రభాత



టిఆర్ఎస్(బీఆర్ఎస్) ఎస్సీ సెల్ మండల కమిటీని టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మీ వెంకటనర్సయ్య ఎంపికైన కమిటిని వెల్లడించారు. అధ్యక్షులుగా బత్తిని శాంతికుమార్, ఉపాధ్యక్షులుగా జన్ను సురేష్, జలగం రమేష్, అర్కాల వెంకటస్వామి, జెరిపోతుల అజయ్, ప్రధాన కార్యదర్శి గోవిందు రాంబాబు, కార్యనిర్వాహకకార్యదర్శి సోరపు నవీన్, తడుగుల సాంబరాజు, వెంపటి అనిల్, సహాయ కార్యదర్శిగా చిన్నపెల్లి సుధాకర్, గందమల్ల బాబు, జన్ను శ్రీనివాస్, మచ్చ ముత్తయ్య, ప్రచార కార్యదర్శి వేల్పుల సుధాకర్, మర్రి విజయ్, వెలుగూరి సురేష్, అలువాల సుధాకర్, కోశాధికారిగా కోడూరి స్వామి, కార్యవర్గ సభ్యులు మర్రి సాలయ్య, మగ్గం కుమారస్వామి, రెడ్డిమల్ల కొమ్మాలు, ఐత శ్రీనివాస్, దుర్గం హనుమంతు, మర్రి శ్రీకాంత్, కోట ప్రవీణ్, చెడిపాక వెంకన్న, అనుముల ప్రకాష్, కడారి పరమేష్‌లను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు తక్కల్లపల్లి రమేష్‌రెడ్డి, నాగార్జునరెడ్డి, మౌలానా ఉపేందర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, ఎల్లయ్య, గొర్రె రవి, రమేష్, యాకుబ్‌పాషా, వెంకటేశ్వర్లు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ నీళ్లు అందించాలి

దుగ్గొండి, అక్టోబర్ 21, ప్రభాతవార్త



మిషన్‌భగీరథ పైప్‌లైన్ వేసి ప్రజలకు నీరందించాలని మండలంలోని వెంకటాపురం రామయ్యపల్లి గ్రామంలో శుక్రవారం గ్రామస్తులు రోడ్డుపైన ధర్నా చేశారు. ఈ సందర్భంగా హింగ్యే రామారావు మాట్లాడుతూ గ్రామంలో పైప్‌లైన్ వేసి ట్యాంక్‌కు కలిపి గ్రామ ప్రజలకు నీరందించాలన్నారు. ప్రతి ఇంటికి నీరందేలా చేయాలన్నారు. గ్రామస్తులు, మహిళలు ప్లేకార్డులతో దర్నా చేశారు. నీటి కోసం మహిళలు కిలో మీటర్‌కు వెళ్లి నీరు తెచ్చుకుంటున్నామన్నారు. నీటి కోసం ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే పైప్‌లైన్ వేసి మిషన్ భగీరథ నీరందేవిధంగా చేయాలన్నారు. ధర్నాతో వాహనాలకు అంతరాయం కలిగిందన్నారు. ఈ కార్యక్రమంలో శంకర్ గోపాల్‌రావు, రమేష్, మీనాబాయి. ఉపేంద్ర, సుజాత, నిర్మళ, రాణి, కవిత, సబిత, రమ తదితరులు పాల్గొన్నారు.

## టీఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సాయం

నడికూడ,ప్రభాతవార్త:



నడికూడ మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన టీఆర్ఎస్ సీనియర్ కార్యకర్త నడికూడ గ్రామ మాజీ సర్పంచ్ దుప్పటి పవన్ కుటుంబానికి తోటి టీఆర్ఎస్ కార్యకర్తలు గ్రామంలోని పలువురు ఆర్థిక సాయం అందించారు.గ్రామ సర్పంచ్ ఊర రవిందర్ రావు ఆద్వర్యంలో 44 వేల రూపాయలు వారి కుటుంబానికి అందించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కిన్నెర మణి,ఎంపిటిసి అప్పం చేరాలు గ్రామ కమిటి అద్యక్షుడు నారగాని గ్రామ నాయకులు అయిలయ్య,ప్రభాకర్‌రావు,వేణు మల్లారెడ్డి,ప్రభాకర్‌రావు, ప్రశాంత్,వార్డు సభ్యులు రంజిత్,రమేష్ మరియు టీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్యం

దుగ్గొండి, అక్టోబర్ 21, ప్రభాతవార్త



గ్రామీణ ప్రాంత ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని సద్వినియోగం చేసుకోవాలని ఉపసర్పంచ్ యాదగిరి సుధాకర్ అన్నారు. మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం అసంక్రమిక వ్యాదుల రోగులకు బీపీ, షుగర్ కిట్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్యం అందించే విధంగా చేస్తామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి డబ్బులు ఖర్చులు పెట్టుకోకుండా ప్రభుత్వ ఆసుపత్రిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రార్థనలాలస, హెచ్ఈవో సాంబయ్య, సీహెచ్‌వో మేరి, సూపర్‌వైజర్ రవీందర్, స్టాఫ్ నర్సు సబిత నరేష్, నాగభవాణి, హెల్త్ అసిస్టెంట్ రహెమాన్, ఆశా కార్యకర్త సరళ, సునిత తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రధాన కార్యదర్శిగా వీణవంక మండల వాసి

వీణవంక, ప్రభాత వార్త: వీణవంక మండలం చల్లూరు గ్రామానికి చెందిన పిఎమ్‌పి వైద్యుడు చెన్నమాధవుని నర్సింహా రాజును కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా జిల్లాలోని పిఎమ్‌పి, ఆర్ఎమ్‌పి వైద్యులు ఎన్నుకొన్నట్లు మండల ఆర్ఎంపిల సంఘం అధ్యక్షులు మ్యాక శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.




## ఇంజనీరింగ్ విద్యార్థికి వీల్‌చైర్ బహుకరణ

ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 21, ప్రభాతవార్త: కాకతీయ విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కళాశాల(కో ఎడ్యుకేషన్) సివిల్ విభాగ అకాడమిక్ కన్సల్టెంట్ ఎం.వెన్నెల తన దాతృత్వాన్ని చాటుకున్నారు. విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కళాశాల సీఎస్ఈ రెండవ సంవత్సర దివ్యాంగ విద్యార్థి రాజేష్‌కు ఒక వీల్‌చైర్‌ను వీసీ ఆచార్య తాటికొండ రమేష్ సమక్షంలో అందచేశారు. వెన్నెలను అభినందించారు. కార్యక్రమంలో వైస్‌చాన్సలర్ ఆచార్య రమేష్, ప్రిన్సిపాల్ ఆచార్య పి.మల్లారెడ్డి, వైస్‌ప్రిన్సిపాల్ డాక్టర్ వి.మహేందర్, డాక్టర్‌రాధిక, డాక్టర్ సుమలత, సహాయ రిజిస్ట్రార్ బి.నేతాజి తదితరులు పాల్గొన్నారు.

## కేయూ దూరవిద్య డిగ్రీ పరీక్ష వాయిదా

ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు21, ప్రభాతవార్త: కాకతీయ యూనివర్శిటీ పరిధిలో జరుగుతున్న దూరవిద్య డిగ్రీ పరీక్షలలో ఈనెల 24న జరుగు పరీక్షను తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన దీపావళి సెలవు సందర్భంగా ఈనెల 26వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి, అదనపు పరీక్షల నియ ంత్రణ అధికారి డాక్టర్ ఎ.నరేందర్ సంయుక్తంగా తెలిపారు.

## పోలీస్ అమరవీరులకు కొవ్వొత్తుల ర్యాలీ

రఘునాథపల్లి, అక్టోబరు21, ప్రభాతవార్త:



రఘునాథపల్లి మండలకేంద్రంలోని స్థానిక బస్టాండ్ నుంచి పోలీస్‌స్టేషన్ వరకు ఎస్ఐ ఎన్.వీరేందర్ నేతృత్వంలో పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ శుక్రవారం సాయంత్రం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్ఐ వీరేందర్ మాట్లాడుతూ పోలీసుల త్యాగాలు వెలకట్టలేనివని, దేశ సమగ్రత కోసం అంకితభావంతో పనిచేస్తున్న పోలీసులకు ప్రతీ ఒక్కరుసహకరించాలని కోరారు. కార్యక్రమంలో జనగామ జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు పోకల శివకుమార్, ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి జేరిపోతుల సుధాకర్, జేరిపోతుల మహేందర్, అరూరి శ్రీను, హెడ్‌కానిస్టేబుల్ బస్కుల వెంకటయ్య, నర్సయ్య, పోలీస్ సిబ్బంది మధుప్రసాద్, వీరన్న, నవీన్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

## పశువుల్లో లంపిస్కిన్ వ్యాది నివారణకు టీకాలు

నడికూడ,ప్రభాతవార్త:



పశువుల్లో లంపిస్కిన్ వ్యాది నివారణ కోసం ప్రభుత ్వం ఉచితంగా ఇస్తున్న టీకాలను రైతులు పశువలకు వేయించాలని నడికూడ మండల పశువైద్యా దికారి భాలక్రిష్ణ అన్నారు.శుక్రవారం నడికూడ మండల కేంద్రంలో 328 పశువులకు టీకాలు వేశామని తెలిపారు.పశువుల్లో ఈ వ్యాది లక్షణాలు 104 డిగ్రీల స్వరం వస్తుందిని ఈ వ్యాది నివారణకు ముందస్తు జాగ్రత్తగా టీకాలు వేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఊర రవిందర్‌రావు,ఎంపిటిసీ అప ్పం చేరాలు,వైద్య సిబ్బంది కల్పన,రవిందర్,లాల్‌సింగ్,సుమలత గోపాలమిత్ర కుమారస్వామి పాల్గొన్నారు.




## మానవ అక్రమ రవాణా, సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి



నర్సంపేట, అక్టోబర్ 21, ప్రభాతవార్త

మానవ అక్రమ రవాణాను, సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ప్రజ్వల సంస్థ వ్యవస్థాపకులు పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ సునీత కృష్ణన్ అన్నారు. మానవ అక్రమ రవాణా, సైబర్ నేరాలపై శుక్రవారం నర్సంపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ప్రజ్వల సంస్థ వారు మహిళా శిశు సంక్షేమ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నర్సంపేట మండలం 68, ఖానాపురం మండలంలో 43, అంగన్వాడీ టీచర్స్ కి అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రజ్వల సంస్థ వ్యవస్థాపకులు పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ సునీత కృష్ణన్ మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి దివ్యదేవరాజన్ ఆదేశాల మేరకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శ్రీదేవి మాట్లాడుతూ అక్రమ రవాణా విషయంలో అంగన్వాడి టీచర్స్ సామాజిక బాధ్యత వహించి సహాయపడాలని చెప్పినారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ ప్రొటెక్షన్ జిల్లా లీగల్ అడ్వైసర్ సురేష్, వీసీపీసీ కమిటీలను బలోపేతం చేయాలని తెలిపారు. సోషల్ వర్కర్ పద్మాలత, సుమన్, 2మండలాల అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో 15మంది చేరిక



నల్లబెల్లి, అక్టోబర్ 21, ప్రభాతవార్త

కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో కుటుంబ పాలన కొనసాగిస్తున్న ముఖ్యమంత్రి కేసిఆర్ రాష్ట్ర ప్రజల సమస్యలను గాలికి వదిలేసాడని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే ఎపిసిసి సభ్యుడు దొంతి మాధవరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని నందిగామయ గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ యువ కార్యకర్తలు 15మంది కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో శుక్రవారం చేరారు. ఈ సందర్భంగా మాధవరెడ్డి మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు, బలిదానాలతో ఏర్పాటు చేసుకున్న తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంలో రెండుసార్లు అధికారం చేపట్టిన ముఖ్యమంత్రి కేసిఆర్, టిఆర్ఎస్ ప్రభుత్వం. నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన, నిరుద్యోగ భృతి హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేయడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీని భూస్థాపితం చేసేందుకు యువత ముందుండాలని ఆయన కోరారు. అనంతరం పార్టీలో చేరిన వారికి కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి మాలోతు రమేష్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వార్ల శివారెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పురుషోత్తమ సురేష్, నందిగామ గ్రామ కమిటీ అధ్యక్షుడు జంగిలి మోహన్, మాజీ ఎంపిటిసి ఇస్తారి శేఖర్‌గౌడ్, జెట్టి రామ్మూర్తి, గోపాల్‌రావు నాగరాజు, మధు, గణేష్ తితరులు పాల్గొన్నారు.

## నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలి

### ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యార ప్రశాంత్



నర్సంపేట, అక్టోబర్ 21, ప్రభాతవార్త

నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యార ప్రశాంత్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శివరాత్రి అనిల్ అన్నారు. భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణ కేంద్రంలో బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ ఈ దేశంలో అధికారం వచ్చిన కేంద్ర ప్రభుత్వం ఎనిమిది సంవత్సరాలు గడిచినప్పటికి విద్యా వ్యవస్థ పట్ల సవితి ప్రేమ చూపిస్తున్నదని ఆయన అన్నారు. అంతేకాకుండా నూతన జాతీయ విద్యా విధానం 2020 అంటూ (5+3+3+4) విద్యావిధానంలోని లోపాలను దృష్టిలో పెట్టకుండా కేవలం బిజెపి ప్రభుత్వం రాష్ట్ర హక్కులను హరించే విధంగా కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. అదేవిధంగా ఒకే మతం, ఒకేభాష, ఒకే సంస్కృతి అంటూ అశాస్త్రీయ పద్ధతుల్లో పని చేయడం జరుగుతుందన్నారు. అలాగే ఉన్నత విద్యలోనే నాణ్యమైన పరిశోధన విధానాన్ని కావాల్సిన పేజీ కోర్సులు తీసేసి 4 సంవత్సరాలు డిగ్రీ కోర్సులను ఇంకా రావడం సరైంది కాదన్నారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కేవలం పోరాటం చేసే సంఘం ఎస్ఎఫ్ఐ అని ఆయన అన్నారు. అంతేకాకుండా శాస్త్రీయ విద్యావిధానంతో విద్యార్థులకు మొత్తం మూఢత్వంలోకి తీసుకుపోవడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తోందన్నారు. రానున్న రోజులలో విద్య కాషాయీకరణ, కార్పొరేటీకరణకు వ్యతిరేకంగా విద్యార్థులందరూ పోరాటాలకు సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు శివరాత్రి ప్రశాంత్, కుమ్మరి మహేష్, తిరుపతి, నాయకులు, కృష్ణ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే పరామర్శ



చెన్నారావుపేట, అక్టోబర్ 21, ప్రభాతవార్త

మండల కేంద్రం చెన్నారావుపేటకు చెందిన గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు హంస వీరేంద్రనాథ్‌ను నర్సంపేట మాజీ ఎమ్మెల్యే ఏఐసిసి సభ్యులు దొంతి మాధవరెడ్డి శుక్రవారం పరామర్శించారు. వీరేంద్రనాథ్ అనారోగ్యంతో బాధపడుతుండగా విషయం తెలుసుకొని మాజీ ఎమ్మెల్యే అతని ఆరోగ్య విషయాలను తెలుసుకొని మనోధైర్యం తెలుసుకొని పరామర్శించారు. అలాగే కందిగడ్డతండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ ఎస్టీ సెల్ రవీందర్ తాత మేగ్య అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్ తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

దుగ్గొండి, అక్టోబర్ 21, ప్రభాతవార్త

గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని స్థానిక సర్పంచ్ ఒడేటి తిరుపతిరెడ్డి అన్నారు. మండలంలోని తొగర్రాయి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు, శుక్రవారం దుస్తులను పంపిణీ చేశారు. పాఠశాలలను కాపాడుకునే విధంగా ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వడ్డెపెల్లి పద్మశ్రీ, దుర్గాప్రసాద్, బోగోజు నాగేశ్వరచారి, ఉపాధ్యాయులు ఈదుల వీరస్వామి, నీరజ, తిరుపతి, విద్యార్థులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ యువత నడుం బిగించాలి

నల్లబెల్లి, అక్టోబర్ 21, ప్రభాతవార్త



ముదిరాజ్ జాతి అభివృద్ధి కోసం యువత నడుం భిగించాలని ఎంఈపిఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్‌ముదిరాజ్ అన్నారు. శుక్రవారం నల్లబెల్లి మండల కేంద్రంలో మేపా ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్రం యూనియన్ నల్లబెల్లి బాధ్యులు మేకల మోహన ముదిరాజ్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరైన మాట్లాడుతూ రానున్న కాలంలో ముదిరాజ్ జాతీ ఐక్యత అభివృద్ధి రిజర్వేషన్ సాధించాలంటే యువత నడుం భిగించాలని, అందుకోసం త్వరలో ఏర్పాటు చేయనున్న మండల కమిటీలో అందరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మెపా రాష్ట్ర నాయకులు తాళ్ల రవీందర్, ముదిరాజ్, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు కీసరి సాంబరాజు, దొంతర బోయిన నరేష్, పిట్టల రాజు, కూస వెంకటేశ్వర్లు, మండల నాయకులు మేకల నరేష్, గోనెల రామకృష్ణ, పెంద్యాల అమర్, పాండవుల మనోజ్, గౌరబోయిన ముకేష్‌లతో పాటు వివిధ గ్రామాల ఏంఈపిఏ బాధ్యులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు చెక్కుల పంపిణీ



చెన్నారావుపేట, అక్టోబర్ 21, ప్రభాతవార్త

మండలంలోని వివిధ గ్రామాల్లో బాదిత కుటుంబాలకు నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి శుక్రవారం చెక్కులు పంపిణీ చేశారు. చెన్నారావుపేట గ్రామానికి చెందిన పలువురు వివిధ వ్యాధులతో బాదపడి ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు పి.సుగుణ, బండి ఉపేందర్, రజిత తదితరులకు సీఎం రిలీఫ్‌ఫండ్ క్రింద మంజూరి అయిన చెక్కులను స్థానిక క్యాంపు కార్యాలయంలో వారికి అందించారు. అలాగే నూతన మండల కన్వీనర్‌గా ఎన్నికైన వైస్ఎంపిపి కంది కృష్ణారెడ్డితో పాటు జోజిపేట నారాయణతండాలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేసిన సర్పంచ్ అంద్ర విజయ బాలజోజి, మాజీ జడ్పీటిసి జున్నుతుల రాంరెడ్డిలను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో జడ్పీకోఆప్షన్ సభ్యులు ఎండి.రఫి, గ్రామ సర్పంచ్ కుండె మల్లయ్య, కోనాపురం ఎంపిటిసిలు గుండాల మహేందర్, దారావత్ శ్రీను, వార్డు సభ్యులు శ్రీధర్‌రెడ్డి, బండి ఉపేందర్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం




నల్లబెల్లి, అక్టోబర్ 21, ప్రభాతవార్త

పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని నల్లబెల్లి మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో కస్తూర్బాగాంధీ బాలికల గురుకుల విద్యాలయం బాలికలకు ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని స్థానిక ఎస్ఐ నార్లపురం రాజారాం నిర్వహించారు. విద్యార్థులకు ఆయుధాల పనితీరుపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు కార్యక్రమం చేపట్టారు. సాయంత్రం పోలీసు అమరవీరుల సంస్మరణ అన్ని వర్గాల ప్రజలచే మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా గార్ల శ్రీవేంకటేశ్వరస్వామి పవళింపు సేవ

## -స్వామివారికి మూడురోజుల పవళింపు సేవలతో ముగిసిన బ్రహ్మోత్సవాలు

*గార్ల, అక్టోబర్21 ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేట వెంకటేశ్వర స్వామి వారికి గత మూడు రోజులుగా అర్చకులు, భక్తులు పవళింపు సేవలు వైభవంగా జరిపించారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా మూడు రోజుల పాటు పవళింపు సేవలు నిర్వహించడం ఆనవాయితీలో భాగంగా చివరిరోజు శుక్రవారం రాత్రి ఆలయ అర్చకులు రామాయణం రామాచార్యులుస్వామి, సాయిఫణీంద్ర, శేషస్వామి, యాదగిరిస్వామి, అమ్మవారలు స్వామివారికి అభిషేకాలు భక్తిశ్రద్ధలతో జరిపించి పట్టువస్త్రాలు సమర్పించి వివిధ రకాల పూలమాలలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, పాల్గొని శ్రీదేవి, భూదేవి సమేత స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత వెంకటేశ్వర స్వామిని ప్రత్యేక ఊయలలో అలంకరించి గోవిందా హరి గోవిందా... అంటు భక్తులు ఊయలను ఊపుతు పవలింపు సేవలు ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తజనమండలి జక్కుల పాండురంగారావు ఆద్వర్యంలో భక్తులు భక్తిశ్రద్దలతో ప్రత్యేక భజనపారాయణం నిర్వహించారు. మర్రిగూడెం సమీపాన వెలసిన వేట వెంకటేశ్వస్వామికి వారం రోజుల పాటు వైభవంగా నిర్వహించిన బ్రహ్మోత్సవాల భాగంగా మండల కేంద్రంలోని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భూదేవి, శ్రీదేవి సమేత శ్రీవారికి చివరిరోజు కమనీయంగా జరిగిన పవలింపు సేవలో భక్తులు భక్తిశ్రద్దలతో తిలకించి స్వామివారి కృపకు ప్రాప్తులైనారు. మూడురోజుల పాటు నిర్వహించిన పవళింపు సేవలతో స్వామి వారి బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని ఆలయ అర్చకులు తెలిపారు. ఈకార్యక్రమంలో మేజర్ సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, తిరుమల తిరుపతి దేవస్థాన జిల్లా ప్రచార మండలి సభ్యులు మాళోత్ రాములు నాయక్, భక్తులు పుల్లఖండం రమేష్‌బాబు, పర్చూరి కుటుంబరావు, జక్కుల పాండురంగారావు, వేమిశెట్టి శ్రీనివాస్ కవిత దంపతులు, పబ్బిశెటి రంగరావు తరంగిణి దంపతులు, పుల్లఖండం వేణుగోపాల్ కవిత దంపతులు. పుల్లఖండం కనఖరశేఖరం ప్రవీణ దంపతులు, ఆర్యవైశ్యసంఘం అద్యక్షులు అత్తులూరి సత్యనారాయణ రమాదేవి దంపతులు. పుల్లఖండం సతీష్, విద్యాసాగర్, కొదుమూరి రాకేష్, మిట్టపల్లి కామేష్, వొబిలిశెట్టి కృష్ణ, మహిళభక్తులు, భజన మండలీ సభ్యులు,



# అటవీ సంరక్షణ చట్టబిల్లు రద్దుకు ఐక్యంగా పోరాడుదాం

*గార్ల, అక్టోబర్21 ప్రభాతవార్త:*

పోడును సాగుచేసుకుంటున్న ఆదివాసీలు, గిరిజనులను అడవుల నుండి వెళ్ళగొట్టాలనే ఉద్దేశ్యంతో పార్లమెంటులో అటవీసంరక్షణ చట్ట సవరణ బిల్లును ప్రవేశపెట్టాలని కేంద్ర ప్రభుత్వం కుట్రు పన్నుతుందని అందుకు చట్టసవరణ బిల్లు రద్దుకు ఐక్యంగా పోరాడాలని ఏఐకెఎంఎస్ జిల్లా కార్యదర్శి జి.సక్రు కోరారు. పాఖాల కొత్తగూడలో జరుగు జిల్లాస్థాయి సదస్సును జయప్రదం చేయాలని శుక్రవారం స్థానిక న్యూడెమక్రసి పార్టి కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోస్టర్‌ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని ఆవిష్కరించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతు ప్రధానమంత్రి మోది అటవీసంపదను కార్పోరేట్ సంస్థలకు దారాదత్తం చేయాలని కుట్రలు పన్నుతుందని, దీనికి తోడుగా రాష్ట్రంలో కెసిఆర్ హరితాహారం పేరుతో ఆదివాసీలు, గిరిజనులు, గిరిజనేతర పేద రైతులు సాగుచేసుకుంటున్న భూములను లాక్కోంటున్నారని ఆరోపించారు. ప్రవేటు శక్తులకు అనుకూలంగా చట్టాలను చేస్తు రైతులను ఇబ్బందుల పాలు చేయడం సరియైన చర్యకాదని అన్నారు. అటవీసంరక్షణ 2022 నియమాలకు వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈనెల29న పాఖాల కొత్తగూడలో జరుగే జిల్లా స్థాయి సదస్సులో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎన్‌డి నాయకులు మనోహర్, మంగిలాల్, శ్రీరాములు, ఎం.మాన్య, పివైఎల్ నాయకులు సిహెచ్ గణేష్, లక్‌పతి, తదితరులున్నారు.



# అశాస్త్రీయమైన చరిత్రలను పాఠ్యాంశాలుగా పెట్టడాన్ని వ్యతిరేకించాలి

*గార్ల, అక్టోబర్21 ప్రభాతవార్త:*

అశాస్త్రీయమైన భావజాలాన్ని పెంచిపోషించే విధంగా పాఠ్యాంశాలలో ప్రాచీన మద్యయుగాల చరిత్రలను సిలబస్‌గా చేర్చడాన్ని వ్యతిరేకించాలని ఏఐకెఎంఎస్ రాష్ట్ర ఉపాద్యక్షులు జడసత్యనారాయణ అన్నారు. స్థానికంగా ఏర్పాటు చేసిన పిడిఎస్‌యు 16వ మహసభలో పాల్గొని మాట్లాడారు. ఆయన, పిడిఎస్‌యు రాష్ట్రనాయకులు భోనగిరి మధు మాట్లాడుతు అందరికి సమానవిద్యను అందించాలని, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో, వసతిగృహాలలో ఉంటు విద్యనభ్యసిస్తున్న పేదవిద్యార్థులు ఎదుర్కోంటున్న మౌళికసమస్యలను పరిష్కరించాలని పిడిఎస్‌యు ఎన్నో పోరాటాలు చేస్తుందన్నారు. శాస్త్రీయ భావజాలను పెంపొందించకుండా జాతీయవిద్యా విధానం పేరుతో మూఢవిశ్వాసాలను పెంపొందించే విధంగా నూతన సిలబస్ యూనివర్శిటీ, కళాశాలలు, పాఠశాలలో పాఠ్యాంశాలలో ప్రవేశపెట్టాలని కొందరికే విద్యఅందే విధంగా ప్రభుత్వాలు విధానాలు కొనసాగించడం సరికాదని విమర్శించారు. విద్యార్థుల ఆలోచనశక్తి, సామాజిక అవగాహన పెంచే విధంగా, సంపూర్ణవంతమైన సమాజాన్ని తయారు చేయాలని విద్యార్ది సంఘాలు పనిచేస్తున్నాయన్నారు. ఈకార్యక్రమంలో మహేష్‌కుమార్, పివైఎల్ జిల్లా నాయకులు గౌనిభద్రయ్య, మండల నాయకులు నరేష్, సతీష్, రాజేష్, సాగర్, తదితరులున్నారు.




# రూ.10 లక్షల తపాలా భీమా చెల్లించిన జడ్పీటీసీ పూర్మాని మంజుల రామలింగారెడ్డి

## - జడ్పీటీసీకి కృతజ్ఞతలు తెలిపిన టిఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

భారత తపాలా శాఖ కొత్తగా టాటా ఏఐజీతో కలిసి రూ.10 లక్షలతో ప్రవేశపెట్టిన తపాలా భీమా పాలసీ ప్రీమియం చెల్లింపులను శుక్రవారం జడ్పిటిసి పూర్మాని మంజుల రామలింగారెడ్డి శుక్రవారం తంగళపల్లి మండల విలేకరులకు, మండల టిఆర్‌ఎస్ కార్యకర్తలకు తనవంతుగా ఒక్కొక్కరికి రూ.399ల ప్రీమియం చెల్లింపులను చేసి పాలసీలను కట్టించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ భారత తపాలాశాఖ కొత్తగా ప్రవేశపెట్టినటువంటి రూ.10 లక్షల తపాలా భీమా పాలసీని ప్రతిఒక్కరూ చేయించుకోవాలన్నారు. ఈ భీమా పాలసీలో భాగంగా యాక్సిడెంటల్ డెత్ గానీ, శాశ్వత మొత్తం వైకల్యం గానీ, శాశ్వతంగా పాక్షిక వైకల్యంగానీ, పక్షవాతం గానీ సంభవించినట్లయితే బాధితులకు రూ.10 లక్షల తపాలా భీమా వస్తుందని అన్నారు. అలాగే ప్రమాదంలో ఏదైనా గాయాలకు గురైన రూ.60 వేల నుండి 1 లక్ష వరకు ప్రీమియం అందుతుందని అన్నారు. ఈ సందర్భంగా మండల విలేకరులు, టిఆర్‌ఎస్ కార్యకర్తలు జడ్పీటీసీ పూర్మాని మంజుల రామలింగారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ పోస్టల్ సూపరిండెంట్ వై.వెంకటేశ్వర్లు, ఇన్స్పెక్టర్ శ్రీనాథ్‌రెడ్డి, మేలవర్శల్ భూమిరెడ్డి, బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లు శ్రావణి, సంజీవ్, కనకయ్య, జాగృతి మండల అధ్యక్షుడు కందుకూరి రామగౌడ్, టిఆర్‌ఎస్ అనుబంధ సంఘాల నాయకులు చిలువేరు సంజీవ్, సిలివేరి చిరంజీవి, శోభన్, టిఆర్‌ఎస్ నాయకులు రంగు ప్రసాద్, గంగం ప్రశాంత్, పన్యాల శ్రీనివాస్‌రెడ్డి, చందర్‌రావు, చంటి, అమర్, రాజు, వెంగళ రమేష్, భానుమూర్తి, ఆగంరావు, రఘు, సద్ద రోజా, తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

# దశ దిన కార్యక్రమానికి హాజరైన ఎంపీటీసీలు

*ఏటూర్‌నాగారం, అక్టోబర్ 21, ప్రభాతవార్త:*

ఏటూర్‌నాగారం మండల పరిధిలోని చిన్నబోయినపల్లి గ్రామానికి చెందిన ఏ టూర్‌నాగారం వైఎస్ ఎంపీపీ తుమ్మ సంజీవరెడ్డి ఏకైక కుమారుడు



తుమ్మ జయసింహారెడ్డి ఇటటీవల ప్రమాదంలో మరణించగా, శుక్రవారం వరంగల్‌లో జరిగిన దశ దిన కార్యక్రమానికి మండలంలోని ఎంపీటీసీలు హాజరై జయసింహారెడ్డి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అనంతరం వారి కుటుంబానికి ఆ దేవుడు మనోధైర్యాన్ని కల్పించాలని కోరుతూ ప్రగాఢ సానభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రామన్నగూడెం ఎంపీటీసీ అల్లి సుమలత శ్రీనివాస్, కుమ్మరి స్వప్న చంద్రబాబు, జాడి లక్ష్మీనారాయణ, పర్వతాల భరత్, అంతటి విజయ నాగరాజు, మల్లేల ధనలక్ష్మీ మూర్తి, గుడ్ల శ్రీలత దేవేందర్, కోట నర్సింహులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజాపరిషత్ స్థాయిసంఘాల సమావేశం

*మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 21, ప్రభాతవార్త:*

జిల్లా ప్రజాపరిషత్ స్థాయిసంఘాల సమావేశం ఈ నెల 27న జిల్లా ప్రజాపరిషత్ కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందని చైర్‌పర్సన్ ఆంగోతు బిందు శుక్రవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ప్రభుత్వాదేశాల ప్రకారం జిల్లా స్థాయి అన్ని శాఖలకు సంబంధించిన అంశాలపై చర్చించడం జరుగుతుందని, ఈ సమావేశాలకు అధికారులు, ప్రజాప్రతినిధులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

# కేశోరాం బోనస్ చర్చలు సఫలం

*పాలకుర్తి, ప్రభాతవార్త.*

కేశోరాం సిమెంట్ గుర్తింపు సంఘం కార్మికులకు సంబంధించిన దీపావళి బోనస్ చర్చలు సఫలం అయ్యాయి. యూనియన్ అధ్యక్షులు బయ్యపు మనోహర్ రెడ్డి తన సహచర యూనియన్ నాయకులతో కలిసి శుక్రవారం కంపెనీ అధికారులతో సుదీర్ఘంగా చర్చలు జరిపారు. అయిదు, ఆరు గంటల సమయం పాటు జరిగిన చర్చల అనంతరం యాజమాన్యం సానుకూలంగా స్పందించింది. ఈ నెల 28న కార్మికులకు బోనస్ చెల్లించనున్నారు. 48,500 రూపాయలను ప్రతీ కార్మికుడు దీపావళి బోనస్ కింద అందుకోనున్నారు. నిన్నా మొన్నటి వరకు బోనస్ పై నెలకొన్న ఉత్కంఠకు తెర పడింది. యాజమాన్యం ముందుగా విడతల వారీగా బోనస్ చెల్లిస్తామని యూనియన్ నాయకుల ముందు ప్రతిపాదనలను పెట్టింది. ప్రస్తుతం కంపెనీ ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకొని సహకరించాలని యాజమాన్యం యూనియన్ నాయకులకు విజ్ఞప్తి చేసింది. ఈ ప్రతిపాదనకు నాయకులు అంగీకరించలేదు. ఒకేసారి చెల్లించాలని, రెండు రోజులు ఆలస్యమైన ఇబ్బంది లేదనేటువంటి విషయాన్ని యాజమాన్యంతో చర్చించారు. ఎట్టకేళకు సుదీర్ఘ చర్చల అనంతరం సఫలం అయ్యాయి. అలాగే ప్రతి కార్మికునికి గతంలో లాగా స్వీట్ పంపిణీ కూడా ఉంటుందని యూనియన్ నాయకులు పేర్కొన్నారు. శనివారం స్వీట్లు అందే అవకాశాలున్నాయని యూనియన్ నాయకులు మనోహర్ రెడ్డి పేర్కొన్నారు.

# కొత్త మండలం ఏర్పాటు

*పాలకుర్తి, ప్రభాతవార్త.*

పాలకుర్తి మండలంలో నుంచి మూడు గ్రామాలు విడిపోయి కొత్త మండలం ఏర్పడింది. పాలకుర్తి మండలం కొత్తగా ఏర్పడ్డ సమయంలో ధర్మపురి నియోజక వర్గంలోని ముంజంపల్లి, మారేడుపల్లి, ఉండేడ గ్రామాలు పాలకుర్తి మండలంలో కలిశాయి. అయితే ఇటీవల ప్రభుత్వం కొత్త మండలాలను ఏర్పాటు చేయడంతో ఈ మూడు గ్రామాలు తిరిగి ఎండపల్లి పేరుతో కొత్తగా ఏర్పడుతున్న మండలంలో కలిశాయి.

# శాంతియుత సమాజమే పోలీసుల లక్ష్యం

## అమరవీరుల త్యాగం చిరస్మరణీయం

### పట్టణంలో పోలీసుల ర్యాలీ

### జిల్లా ఎస్పీ జె సురేందర్‌రెడ్డి

**భూపాలపల్లి, అక్టోబర్ 21, ప్రభాతవార్త**

విధి నిర్వహణలో దేశ రక్షణ కోసం ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరవీరులకు మనమెంతో రుణపడి ఉన్నామని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సురేందర్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఆర్మ్‌డ్ రిజర్వు ప్రధాన కార్యాలయంలో అమరవీరుల స్థూపం వద్ద ఎస్పీ సురేందర్‌రెడ్డి, అదనపు ఎస్పీ శ్రీనివాసులు, పోలీసులు అమరవీరుల కుటుంబ సభ్యులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అమరుల త్యాగం బావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని, ప్రజా అవసరాల కోసం సంరక్షణ కోసం ఏర్పడిన పోలీస్ వ్యవస్థ, శాంతి భద్రతల పరిరక్షణతో పాటు దేశ అంతర్గత భద్రత విషయంలో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. శాంతి భద్రతలు సక్రమంగా ఉంటే మారుమూల గ్రామాలు అభివృద్ధి సాధిస్తాయని, ఇందుకోసం ప్రతి ఒక్కరు దృష్టిసారించాలన్నారు. అక్టోబర్ 21 నుండి 31 వరకు జాతీయ ఐక్యత కోసం ప్రజలకు మరింత చేరువయ్యేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. పోలీస్ అమరవీరుల దినోత్సవంను గత ఏడాది నుండి పోలీస్ ఫ్లాగ్ డేగా నిర్వహించటం జరుగుతుందని, పోలీస్ వ్యవస్థ పటిష్టంగా ఉంటే అభివృద్ధి ప్రతి ఒక్కరికి చేరుతుందని అన్నారు. సమాజం కోరుకునేది శాంతి, స్థిరత్వం, అభివృద్ధి, పోలీస్ వారి త్యాగాల ద్వారా ఎన్నో దశాబ్దాలుగా బౌతిక రక్షణ నుండి సామాజిక రుగ్మతలను పారద్రోలడం వరకు పోలీస్ వ్యవస్థ ఎల్లప్పుడు కార్యదీక్షతో సేవాతత్పరతతో పనిచేస్తుందని అన్నారు. ఈ ఏడాది దేశ వ్యాప్తంగా తీవ్రవాదులు, విద్రోహక శక్తుల్లో 264 మంది పోలీసులు అమరులు అయ్యారని అన్నారు. వారి త్యాగాలను స్మరించుకుంటూ వీరమరణం పొందిన త్యాగమూర్తుల కుటుంబాల సంక్షేమాన్ని అందించటమే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో అమరులైన కుటుంబ సభ్యులు హాజరు కాగా వారి సమస్యలను అడిగి తెలుసుకొని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అంతకుముందు పట్టణంలో పోలీస్ అధికారులు, ఉద్యోగులు, అమరవీరుల కుటుంబాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు ఏ రాములు, రాంమోహన్‌రెడ్డి, కిషోర్‌కుమార్, జిల్లా పరిధిలోని సీఐ, ఎస్ఐలు పాల్గొన్నారు.





# అమరుల త్యాగాలు మరువలేనివి : ఏఎస్పీ

## పోలీసుల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ



**ఏటూర్‌నాగారం, అక్టోబర్ 21, ప్రభాతవార్త:**

పోలీస్ అమరవీరుల సంస్కరణ దినోత్సవం సందర్భంగా ఏటూర్‌నాగారం పోలీసుల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీని శుక్రవారం సాయంత్రం స్థానిక ఐటీడీఏ కార్యాలయం నుంచి బస్టాండ్ వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ముందుగా ఏఎస్పీ అశోక్ కుమార్ అమర వీరుల చిత్ర పటాలకు పుష్పాంజలి ఘటించి అనంతరం రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ 1959లో చైనాతో జరిగిన పోరాటంలో సీఆర్‌పీఎఫ్‌కు చెందిన పోలీసులు అమరులైయ్యారని, వారి త్యాగాలను స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతుందని అన్నారు. ప్రజా సేవే పరమ అవధిగా భావించి శాంతి భద్రతల పరిరక్షణ కోసం విధి నర్వహణలో ప్రాణాలు అర్పించిన పోలీసుల త్యాగాలు మరవలేనివని ఏఎస్పీ అన్నారు. ఈ కార్యక్రమంలో సీఆర్‌పీఎఫ్ 39 బి బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ కె.కె సింగ్, సీఐ రాజు, ఎస్ఐ రమేష్,, పోలీస్ , సీఆర్‌పీఎఫ్ సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి క్రీడల్లో రాణించిన

# ఆశ్రమ పాఠశాల విద్యార్థినీలు

### అభినందించిన పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు దివ్యశ్రీ

**కాటారం, అక్టోబర్ 21, ప్రభాతవార్త**

ఈనెల 17నుండి 20వరకు ములుగు జిల్లా ఐటిడిఏ ఏటురునాగారం ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి క్రీడోత్సవాలు అట్టహసంగా జరిగినట్లు తెలిపారు. ఇట్టి క్రీడోత్సవాలలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం మేడిపల్లిలో గల ఆశ్రమ పాఠశాల విద్యార్థినీలు బి.అపర్ణ, ఎం.వైష్ణవి, పి.నాగశ్రీ, పి.స్రవంతిలు అండర్-14 ఖోఖో పోటీలలో రాష్ట్ర స్థాయి ప్రథమ బహుమతిని సాధించిన ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు యం.దివ్యశ్రీ శుక్రవారం తెలిపారు. అదేవిధంగా వై.అశ్విని వాలీబాల్ పోటీల్లో తృతాయ స్థానాన్ని సాధించినట్లు తెలిపారు. కాగా బి.అపర్ణ, పి.నాగశ్రీ విద్యార్థినీలు తదుపరి భద్రాచలం ఐటిడిఏ పరిధి ఆధ్వర్యంలో జరుగబోయే ట్రైబల్ వేల్ఫేర్ సోసైటీ క్రీడలకు ఎంపికైనట్లు తెలిపారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినీలను పాఠశాల ఉపాధ్యాయులు, పిఈటి సుదర్శన్, ప్రధానోపాధ్యాయురాలు యం.దివ్యశ్రీ అభినందించారు.



# ఓ వైపు తల్లి అకాల మరణం

## మరో వైపు అనారోగ్యానికి గురై...

## దిక్కుతోచని స్థితిలో చిన్నారి బాలికలు

## దాతలు ఆదుకోవాలంటూ వేడుకోలు

**చెన్నారావుపేట, అక్టోబర్ 21, ప్రభాతవార్త**

కడు పేద కుటుంబంలో జన్మించిన ఆ ఇద్దరు చిన్నారులకు బాల్యంలోనే కష్టాలు వచ్చాయని చెప్పడానికి దృశ్యాలే నిదర్శనంగా నిలుస్తున్నాయి. తల్లి అకాల మరణం. మరోవైపు తండ్రి ఆరోగ్యం బాగా లేకపోవడంతో ఇద్దరు కూతుళ్లు దిక్కుతోచని స్థితిలో ఉండి దాతలను వేడుకొంటున్న విషాదకర సంఘటన మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో నెలకొంది. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన గుల్లపల్లి నాగరాణి సాంబయ్య దంపతులకు శ్రావణి చింటు అనే ఇద్దరు కూతుళ్లు ఉన్నారన్నారు. రెక్కాడితే డొకా గ్డని కడు పేదరికంలో వీరి కుటుంబం కొట్టుమిట్టాడుతుందన్నారు. కాగా గుళ్లపెల్లి నాగరాణి గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యానికి గురైందన్నారు. స్థానికంగా వైద్యం చేయించినా తగ్గలేదన్నారు. కొంత అప్పు చేసి నర్సంపేటలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించినా నయం కాలేదన్నారు. రోజు రోజుకు ఆరోగ్యం క్షీణిస్తుండటంతో మెరుగైన వైద్యం చేయించే స్తోమత లేదన్నారు. ఈ క్రమంలో ఎంజిఎంలో చేయించగా చికిత్స పొందుతూ ఆరోగ్యం విషమించి గురువారం సాయంత్రం మృతిచెందిందన్నారు.

### తండ్రి ఆరోగ్యం సైతం అనారోగ్యానికి గురై....

కాగా కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న తండ్రి సాంబయ్య సైతం గత కొద్ది నెలల క్రితం అనారోగ్యానికి గురయ్యాడన్నారు. పలు ఆసుపత్రుల్లో వైద్యం చేయించినా పూర్తిగా నయం కాలేదన్నారు. ప్రస్తుతం అతని ఆరోగ్య పరిస్థితి అంతంత మాత్రంగా ఉందన్నారు.

### దిక్కుతోచని స్థితిలో చిన్నారులు....

తల్లి అకాల మరణం తండ్రి ఆరోగ్యం బాగులేకపోవడంతో చిన్నారులు దిక్కుతోచని స్థితిలో ఉండిపోయారు. తల్లి శవం వద్ద కూతుళ్ల బోరున విలపించిన తీరు పలువురిని కంటతడి పెట్టించింది. బాల్యంలోనే తమను పెంచే తల్లి దూరమైందంటూ వారు విలపించారు. కూతుళ్ల తల్లి శవానికి తలకొరివి పెట్టి అంత్యక్రియలు పూర్తి చేశారు. కాగా బాదిత పేద కుటుంబాన్ని ఆదుకునేందుకు దాతలు ముందుకు రావాలని పలువురు పేర్కొంటున్నారు. 8179566070 నెంబర్ ద్వారా ఆర్థిక సహాయం అందించాలని కోరుతున్నారు.



# అమరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకోవాలి



## జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

**రఘునాథపల్లి, అక్టోబరు 21, ప్రభాతవార్త:**

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, జిల్లా ప్రధాన న్యాయమూర్తి శైలజ, వెస్ట్‌జోన్ డీసీపీ సీతారాం అమరవీరుల సేవలను స్మరిస్తూ వరంగల్ పోలీస్‌కమిషనరేట్ పరిధిలోని రఘునాథపల్లి పోలీస్‌స్టేషన్‌లో అమరవీరుల స్మారక స్థూపానికి శుక్రవారం ఘనంగా నివాళుల ర్పించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య మాట్లాడుతూ పోలీసులు జాతి సేవకు పునరంకితం కావాలన్నారు. సమాజంకోసం, దేశంకోసం, రేపటి తరాల భవిష్యత్ మంచి కోసం ప్రాణత్యాగాలు చేసిన పోలీస్ అమరవీరుల త్యాగాలను ప్రతీ ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. విధినిర్వహణలో అసువులుబాసిన పోలీసుల త్యాగాలను నిత్యం స్మరించుకోవడం అందరి బాధ్యత అన్నారు. దేశ భద్రత చూసుకునే బాధ్యత సైనికులదైతే దేశంలోని అంతర్గత భద్రత చూసుకునే బాధ్యత పోలీసులదేనన్నారు. సమాజంలో ఎవరికి ఏ కష్టం, నష్టం వచ్చినా ముందుగా గుర్తుకు వచ్చేది పోలీసేనని అన్నారు. పోలీసులు విధులు నిర్వర్తించి ప్రజల మన్ననలు పొందారన్నారు. ప్రజల ధన, మాన, ప్రాణాలు కాపాడేందుకు తన ప్రాణాలను సైతం ఫణంగా పెడతానని ప్రతీ పోలీస్ విధుల్లో చేరినప్పుడు ప్రమాణం చేస్తారని, పోలీస్‌స్టేషన్‌కు వెళ్తే న్యాయం జరుగుతుందని ప్రజలు భావిస్తారన్నారు. అందుకు తగ్గట్టుగానే విధులు నిర్వర్తించి ప్రజల గుండెల్లో సుస్థిర స్థానాన్ని పొందిన వారున్నారన్నారు. ప్రజలకు పోలీస్‌శాఖపట్ల మరింత నమ్మకం కలిగేవిధంగా శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు ప్రాణాలు సైతం లెక్కచేయకుండా ప్రజలకోసం చేస్తున్న కృషి అమోఘమని చెప్పారు. ప్రపంచమంతా నిద్రలో ఉంటే పోలీసులు ప్రజారక్షణ, శాంతి పరిరక్షణకోసం నిరంతరం ప్రాణ త్యాగానికైనా సిద్దంగా ఉండి విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రజలకోసం జీవించి, మరణించే పోలీసులకు ప్రాణాలను ఫణంగా పెట్టి ప్రజలకోసం పోలీసు చేసిన త్యాగానికి గౌరవం చూపించడం మనందరి బాధ్యత అన్నారు. కొత్తగా పోలీస్ బాధ్యత నిర్వర్తించడానికి ముందుకు రాబోతున్నవారికి విధినిర్వహణలో స్ఫూర్తిని, నూతనోత్తేజానిన నింపడమే పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం జరుపుకోవడంలోని ప్రధాన ఉద్దేశమన్నారు. పోలీసులు విధి నిర్వహణలో క్రమశిక్షణతో పనిచేయాలన్నారు. ఈ ఏడాది దేశవ్యాప్తంగా దాదాపు 377పోలీసులు విధి నిర్వహణలో అమరులయ్యారని జోహార్లు తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం వ్యక్తంచేశారు. అమరుల మరణం వారి కుటుంబసభ్యులకు తీరని లోటని, చనిపోయిన పోలీసుల ఆత్మకు శాంతి కలగాలని తెలిపారు. ప్రజలకు 24గంటలు అందుబాటులో ఉండే డిపార్ట్‌మెంట్ పోలీసులు.. కాబట్టి పోలీసులకు ఎప్పుడు సహకరించాలన్నారు. కార్యక్రమంలో జనగామ ఏసీపీ కె.దేవేందర్‌రెడ్డి, స్టేషన్‌ఘన్‌పూర్ ఏసీపీ డి.రఘుచందర్, వర్ధన్నపేట ఏసీపీ శ్రీనివాసులు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు ఆర్.సంతోష్, ఎ.శ్రీనివాస్, రాఘవేందర్, నాగరాజు, చేరాలు, సదన్‌కుమార్, సబ్ ఇన్‌స్పెక్టర్లు ఎన్.వీరేందర్, రఘుపతి, జానీపాషా, రామారావు, బి.రాజు, శ్రీనివాస్, సురేష్‌కుమార్, పోలీస్‌సిబ్బంది బాస్కుల వెంకటయ్య, మధుప్రసాద్, శ్రీనివాస్, వీరన్న, నర్సయ్య, వేణు, రాజ్‌కుమార్, నాగరాజు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రకాళి ఆలయ ప్రాంతం పర్యాటక అభివృద్ధికి చర్యలు

**-ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్**

**-భద్రకాళి ఆలయంలో మాడవీధుల ఏర్పాటుకు క్షేత్రస్థాయి పరిశీలన**

**-రూ. 30కోట్ల నిధులు విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం**



ప్రభాతవార్త, పోచమ్మమైదాన్

ఆలయాలు పర్యాటక కేంద్రంలో ప్రోత్స హించడానికి చర్యలుచేపట్టనున్నట్లు ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ తెలిపారు. శుక్రవారం బల్దియా కమీషనర్ ప్రావీణ్య, ఆర్‌డిఓ వాసు చంద్ర కుడా అధికారులు, ప్రధాన అర్చకులతో కలిసి మాడ వీధుల నిర్మాణానికి చేపట్టాల్సి న చర్యల గురించి భద్రకాళి ఆలయ ప్రాంతంలో క్షేత్రస్థాయిలో పరిశీలించి ఏర్పాటుపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో చీఫ్ విప్ మాట్లాడుతూ మాడ వీధుల నిర్మాణానికి సహకరించిన రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి పార్లమెంట్ సభ్యులు నగరానికి చెందిన ప్రజా ప్రతినిధులందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఆయన తెలిపారు. భక్తుల సౌకర్యార్థం మాడవీధుల నిర్మాణానికి సుమారు రూ. 30 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని, భద్రకాళి ఆలయం పక్కన గల బయోడైవర్సిటీ పార్క్ ఏర్పాటు వల్ల ఎకో టూరిజం పెరిగిందని, రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ సహకారంతో నగరంలో అన్ని హంగులతో ఆహ్లాదకరమైన పార్కుల ఏర్పాట్లతో సహా సుమారు రూ. 50 కోట్ల వ్యయంతో భద్రకాళి బండ్‌ను అంతర్జాతీయ ప్రమాణాలకు దీటుగా ఏర్పాటు చేయడం జరిగిందని, పెద్ద ఎత్తున ఆలయ పర్యాటక కేంద్రంలో భాగంగా నగరంలో అనేక చారిత్రాత్మక ప్రాంతాలున్నాయని రెండు వేల సంవత్సరాల క్రితం వెలసిన జైన మతానికి చెందిన అగ్గలయ్య గుట్ట వంటి అనేక ప్రాంతాలున్నాయని, ఈ మహా నగరంలో ఉన్నటువంటి ప్రకృతి సిద్ధ సహజమైన అందాలను అనుసందానం చేయడం ద్వారా టూరిజాన్ని ప్రోత్స హించవచ్చని నగరంహెల్త్, ఎడ్యుకేషన్, కల్చరల్ హబ్‌గా తీర్చిదిద్దబడుతున్న ప్రస్తుత తరుణంలో టూరిజం హబ్‌గా తీర్చిదిద్దడానికి పూర్తి సహకారం అందించడం జరుగుతుందని, రాబోయే కాలంలో టెంపుల్ టూరిజం హబ్ అనే ఆకర్షణీయంగానే పర్యాటకాన్ని ప్రోత్స హిస్తామని, బల్దియా, కుడా, రెవెన్యూ, పోలీస్‌తో సహా అన్ని విభాగాల అధికారులు సమన్వయం, వాస్తు ప్రకారం అర్చకుల అనుభవాలను పరిగణలోకి తీసుకొని పర్యాటక ప్రాంతంగా ఆధ్యాత్మిక ప్రాంతంగా స్పిర్చువల్ హబ్‌గా తీర్చిదిద్దే క్రమంలో ప్రజలు, భక్తుల సహాయ సహకారాలతో పాటు ఎన్‌ఐటి కళాశాల ప్రొఫెసర్ల చేసాంకేతిక విజ్ఞానాన్ని వినియోగించుకుంటామని చీఫ్ విప్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు దేవరకొండ విజయలక్ష్మి సురేందర్, బొంగు అశోక్, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్ సునీత, ఆలయ ఈఓ శేషు భారతి, కుడా ఈఈ భీం రావ్, ప్రధాన అర్చకులు శేషు తదితరులు పాల్గొన్నారు.




## వీరభద్ర దేవస్థానంలో అర్జిత సేవలు రద్దు

**ఆలయ ఈవో కిషన్‌రావు**

భీమదేవర పల్లి అక్టోబర్21 ప్రభాతవార్త:



తెలంగాణలో సుప్రసిద్ధ గాంచిన మండలంలోని కొత్తొండ వీరభద్ర దేవస్థానంలో ఈ నెల 25నుండి తాత్కాలిక అర్జిత సేవలు రద్దు చేస్తున్నట్లు ఆలయ ఈవో కిషన్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఆయన ప్రకటన విడుదన చేస్తూ ఈ నెల 25 మంగళవారం రోజున కేతు గ్రస్త సూర్యగ్రహం సంభవించడంతో కొత్తకొండ వీరభద్ర దేవస్థానంలో ఉదయం తెల్లవారు జామున స్వామివారి నిత్య పూజలు మహానివేదన నిర్వహించి ప్రధాన దేవాలయం అన్ని ఉపాలయంలో ద్వారబంధనం చేయబడి తిరిగి మరుసటి రోజు బుధవారం ఆలయం శుద్ధి అనంతరం మహాసంప్రోక్షణ అమ్మవారికి స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించి ఉదయం తొమ్మిది గంటల నుండి భక్తులకు సర్వ దర్శనం అర్జిత సేవలు నిర్వహింప బడునని తెలిపారు.

## పోలీసు అమరవీరుల ఆశయాలను కొనసాగిద్దాం

**వరంగల్ పోలీస్ కమిషనర్ డా. తరుణ్ జోషి**

వరంగల్ క్రైమ్ అక్టోబర్ 21 ప్రభాతవార్త :



పోలీసు అమరవీరుల ఆశయాలను కొనసాగిస్తూనే వారి స్ఫూర్తిగా విధుల్లో రాణిస్తూ ప్రజలకు సేవలందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి తెలిపారు. వరంగల్ పోలీస్ కమీషనరేట్ కార్యాలయంలో అమరవీరుల స్తూపం వద్ద పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని ఫ్లాగ్ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ సంవత్సరం దేశంలో విధి నిర్వహణలో మరణించిన 264 మంది పోలీస్ అమరవీరుల పేర్లను పరిపాలన విభాగం అదనపు డి.సి.పి వైభవ్ గైక్వాడ్ చదివి వినిపించారు. అనంతరం ఆర్.ఐ.శేఖర్ సారధ్యంలో సాయుధ పోలీసుల శోక్ శ్రస్త్ర చేసి మరణించిన పోలీసు అమర వీరులకు పోలీసు అధికారులు, సిబ్బంది, అమరవీరుల కుటుంబ సభ్యులు రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిధులు రాష్ట్ర పంచాయతీరాజ్ గామీణాభివృద్ధి గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, వరంగల్, హనుమకొండ .జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు రాధకాణి, కృష్ణమూర్తి, వరంగల్ జిల్లా కలెక్టర్ బి.గోపి, గ్రేటర్‌వరంగల్ మున్సిపల్ కమీషనర్ ప్రావీణ్య, డిసిపిలు వెంకటలక్ష్మి, అశోక్ కుమార్, అదనపు డిసిపిలు వైభవ్ గైక్వాడ్, సంజీవ్, సురేష్ కుమార్, డిప్యూటీ కలెక్టర్ సంధ్యారాణితో పాటు పోలీస్ ఆమరవీరుల కుటుంబ సభ్యులు, ఇతర పోలీస్ సిబ్బంది అమరవీరుల స్థూపం వద్ద పూష్ప గుచ్చాలు వుంచి నివాళులు ఆరించారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మట్లాడుతూ ప్రజల సేవకోసం తమ ప్రాణాలను ఆర్పించిన పోలీసులు మహనుభావులని ప్రజల శ్రేయస్సుకోరకు పాటుపడాలని, ప్రజల్లో మంచి పేరు రావాలంటే చిత్తశుద్ధి, నితీ, నిజాయితీతో పరిచేయాల్సి వుటుందని అన్నారు. వారు ఎల్లప్పుడు మన గుండేల్లోనే వుంటారని, వారు మన మధ్య లేకున్నా మనం వారిని స్మరిస్తూనే వుంటామని, అసువులు బాసిన అమరవీరుల కుటుంబాలను కాపాడుకోవల్సిన భాధ్యత మనందరిపై వుందని. వారికి ఎలాంటి సమస్య వున్న వారికి పోలీస్ విభాగం తరుపున పూర్తి సహకారం అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులచేతుల మీదుగా పోలీస్ అమరవీరుల కుటుంబాలకు జ్ఞాపిలను అందజేస్తారు.

## గట్టు మల్లన్న ఆలయంలో కార్తీక మాసపూజలు

వేలేరు అక్టోబర్ 21 ప్రభాతవార్త:

మండలంలోని మల్లికుదుర్ల గ్రామంలో గల శ్రీగట్టు మల్లికార్జున స్వామి దేవస్థానంలో కార్తీకమాసాన్ని పురస్కరించుకొని నెల రోజులు భక్తులు గోత్రనామాల మీద స్వామివారికి అభిషేకము, ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు దేవాలయ కార్యనిర్వాహణాధికారి అద్దంకి నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. భక్తుల గోత్రనామాలతో స్వామివారికి చేయనున్న అభిషేకానికి నెల రోజులకు గాను భక్తులు 200రూ తీసుకోవాలన్నారు. ఇందులో భాగంగా కరవత్రికలు ఆవిష్కరించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి మొక్కులు తీర్చి భగవంతుని కృపకు పాత్రులు కావాలని కోరారు. అర్చకులు వినయ్ శర్మ, మహేష్ శర్మ, ఒగ్గు పూజరులు పాల్గొన్నారు.



## సామాజిక మాధ్యమాలతో జాగ్రత్తగా ఉండాలి

**ఎఫ్.ఎమ్.ఎమ్ సాంఘీక సేవాసమితి మండల అధ్యక్షుడు ఈసంపెల్లి సుధర్శన్**

హసన్‌పర్తి అక్టోబర్ 21 ప్రభాతవార్త:



మండలంలోని నాగారం గ్రామం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో మానవ అక్రమ బాలల రవాణా పై ఎఫ్.ఎమ్.ఎమ్ సాంఘీక సేవాసమితి మండల అధ్యక్షుడు ఈసంపెల్లి సుధర్శన్ ఆద్వర్యంలో హైస్కూలన కోటయ్య నిర్వహించారు. ఈ సమావేశానికి చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 హన్మకొండ టీం సభ్యురాలు శృతి పాల్గొని మాట్లాడుతూ బాలల హక్కులను ఎదుర్కోడానికి బాల బాలికలందరూ సమైక్యంగా పోరాటాలు చేయాలని అన్నారు. మాల్య వివాహాలు చట్టరీత్య నేరమని ప్రపంచంలో బాల బాలికల అక్రమ రవాణా ఎక్కువగా నమోదు అవుతున్నాయని విధ్యార్థులు మోబైల్ వాడకాలను తగ్గించాలని సామాజి మాధ్యమాలకు దూరంగా ఉంటే ఉన్నత శిఖరాలను సాదించడానికి విధ్య ఎంతో తోడ్పడుతుందని తెలిపారు. పాఠశాల పిజిటి సాంబయ్య ఉపాధ్యాయులు విధ్యార్థని విధ్యార్తులు పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ ఫీజులు వెంటనే తగ్గించాలి

ఖిలావరంగల్, అక్టోబర్ 21, ప్రభాతవార్త




అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమైక్య (ఏఐఎఫ్డీఎస్) తెలంగాణ రాష్ట్ర కమిటీ సమావేశం ఆ సంఘ రాష్ట్ర అధ్యక్షులు పల్లెమురళి అధ్యక్షతన శుక్రవారం వరంగల్ ఓంకార్ భవన్‌లో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పెంచిన ఇంజనీరింగ్ ఫీజులు తక్షణమే తగ్గించి పేద విద్యార్థులకు విద్యను అందించేలా చర్యలు తీసుకోవాలని ఇప్పటికే రాష్ట్రంలో ప్రైవేట్ యూనివర్సిటీలకు ద్వారాలు తెరచి విచ్చల విడిగా వారు పెంచే ఫీజులతో మధ్యతరగతి వారికి ఓ ప్రక్క విద్యను దూరం చేస్తున్నది చాలక 159 ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలల్లో ఎఫ్ఆర్‌సీ సిఫార్సులతో ప్రభుత్వం ఫీజులు పెంచడం సిగ్గు చేటన్నారు. కనీస ఫీజును రూ. 35వేల నుంచి 45 వేల వరకు పెంచారని దాదాపు 40 కళాశాలలో ఇంజనీరింగ్ ఫీజులు లక్ష రూపాయలు దాటిందని ఆయన అన్నారు కొన్ని కళాశాలల్లో ఫీజు రూ. 1లక్ష 40వేల నుంచి రూ. 2లక్షల వరకు ఉందని దీంతో పేద మధ్యతరగతి విద్యార్థులు ఇంజనీరింగ్ విద్యకు దూరమయ్యే పరిస్థితి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇంజనీరింగ్ ఫీజులు పెంచిన ప్రభుత్వం విద్యార్థులకు స్కాలర్ షిప్స్ ఎందుకు పెంచలేదని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలలో ఫీజులపై ఉన్న శ్రద్ధ ప్రభుత్వ కళాశాల సమస్యలపై లేదని ఆయన అన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పూనుకొని పెంచిన ఇంజనీరింగ్ కళాశాలల ఫీజులను తగ్గించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్ మెంట్ స్కాలర్ షిప్‌లను తక్షణమే విడుదల చేయాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్‌మెంట్ స్కాలర్‌షిప్‌లను తక్షణమే విడుదల చేయాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. లేనియెడల అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమైక్య తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలకు దిగుతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు మహమ్మద్ మోసిన్ రాష్ట్ర కోశాధికారి పోతుగంటి కాశి రాష్ట్ర నాయకులు కిరణ్ నాగరాజు గోపి తదితరులు పాల్గొన్నారు

# జనగామ వార్త



## 28న నిరుద్యోగ యువకులకు ఉపాధిపై అవగాహన

*జనగామ,అక్టోబరు 21, ప్రభాతవార్త:*
ప్రధానమంత్రి ఉపాధికల్పన కార్యక్రమం (పీఎంఈజీపీ) పథకంపై ఈనెల 28వ తేదీన నిరుద్యోగ యువకులకు ఉపాధికొరకు అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఖాదీ, విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డ్ వరంగల్ రీజియన్-2022-23సంవత్సరానికి గాను ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం (పీఎంఈజీపీ) పథకంపై ఈ అవగాహన కార్యక్రమం చేపట్టినందున అర్హులైన నిరుద్యోగ యువతీ యువకులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు. వివిధ సంబంధిత శాఖల సహాయంతో మున్సిపల్ మీటింగ్‌హాల్‌లో ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమంలో ఈనెల 28న ఉదయం 10.30గంటలకు ఏర్పాటు చేసినందున జనగామ జిల్లాలోని నిరుద్యోగ యువతతోఆపటు భావి పారిశ్రామికవేత్తలకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.

## రాష్ట్రస్థాయికి ఎంపికైన సెయింట్ మేరీస్ విద్యార్థి

*జనగామ టౌన్,అక్టోబరు 21, ప్రభాతవార్త:*
అథ్లెటిక్స్ రాష్ట్రస్థాయి పోటీలకు తమ పాఠశాల విద్యార్థి శరత్ ఎంపిక కావడం అభినందనీయమని పాఠశాల డైరెక్టర్ తుమ్మ ఉదయ్‌భాస్కర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ జైమోన్ థామస్ అన్నారు.



జనగామ జిల్లాకేంద్రంలోని హైదరాబాద్ రోడ్‌లోని సెయింట్ మేరీస్ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న ఎన్.శరత్ ఇటీవల జనగామ పట్టణంలోని ధర్మకంచ మినీస్టేడియంలో బుధవారం జరిగిన అథ్లెటిక్స్ 600మీటర్ల పరుగుపందెంలో దాదాపు 300మంది క్రడాకారులు పాల్గొన్న పోటీలో ప్రథమస్థానం కైవసం చేసుకుని ఈనెల 22నుంచి 24వరకు హన్మకొండలో జరిగే రాష్ట్రాస్థాయి పోటీలకు ఎంపికయ్యాడన్నారు. ఈసందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు గుణవర్ధన్, ఉపాధ్యాయులు నర్సింహ్, రాజు, హేమలత, ఉపాధ్యాయ బృందం విద్యార్థి శరత్‌ను అభినందించారు.

## పోలీసు అమరవీరులకు ఘన నివాళి

*లింగాలఘణపురం, అక్టోబరు 21, ప్రభాతవార్త:*
విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీస్ అమరవీరుల ఆశయసాధనకోసం ప్రతీ ఒక్కరు పాటుపడాలని ఎస్ఐ రఘుపతి అన్నారు. పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలోని పోలీస్ అమరవీరుల స్థూపంవద్ద పోలీస్ అమరవీరులకు నివాళు లర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విధినిర్వహణలో అమరులైన పోలీస్ వారికి ఆత్మశాంతిచేకూరాలని, వారి ఆశయసాధనకోసం ప్రతీ ఒక్కరు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఏఎస్ఐ, పోలీస్‌సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.



## టీఆర్ఎస్ అభ్యర్థి గెలుపుకు కృషిచేస్తాం

*స్టేషన్‌ఘన్‌పూర్, అక్టోబరు 21, ప్రభాతవార్త:*
సీఎం కేసీఆర్ ఆదేశానుసారం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య పిలుపుమేరకు మునుగోడులో జరిగే ఉప ఎన్నికల్లో టీఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డి గెలుపుకు కృషిచేస్తామని జనగామ జిల్లాస్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి అన్నారు. ఇన్నిరోజులు అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్సపొందుతున్న రవి కోలుకున్న వెంటనే ఎమ్మెల్యే పిలుపుమేరకు శుక్రవారం మునుగోడులో ఎన్నికల ప్రచారానికి వెళ్లారు. ఈసందర్భంగా డివిజన్ కేంద్రంలో విలేకరులతో రవి మాట్లాడుతూ వేలుచూపితే కొండ బాకే విధంగా ఎమ్మెల్యే రాజయ్య వెన్నంటి ఉంటూ తానుకూడా ఎన్నికల్లో ప్రచారంలో పాల్గొనడం జరుగుతుందన్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను



మునుగోడులో ఇంటింట ప్రచారం చేసి తమ అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలుపొందేందుకు పాటుపడుతామన్నారు. ప్రచారానికి వెళ్లినవారిలో సర్పంచ్ తాటికొండ సురేష్‌కుమార్, ఎంపీటీసీ రాజు, ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు కనకం గణేష్ ఉన్నారు.

## విద్యార్థులు చదువుల్లో ముందుండాలి

*జఫర్‌గడ్,అక్టోబరు 21, ప్రభాతవార్త:*
విద్యార్థులు చదువుల్లో ముందుండాలని జఫర్‌గడ్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ బల్లెపు వెంకటనర్సింగ్‌రావు అన్నారు. శుక్రవారం



జఫర్‌గడ్ మండలంలోని జడ్పీఎస్ఎస్ పాఠశాల కస్తూర్బా పాఠశాలలో విద్యార్థులకు దీపావళి కానుక ఏపీ రాక్‌మైనింగ్ ఇండియ కంపెనీ ఆధ్వర్యంలో తెలంగాణ దళిత నిరుపేదగా అభివృద్ధి సంక్షేమ శాఖ ఇండియన్ పూర్ స్టూడెంట్ ఎడ్యుకేషనల్ ట్రస్టు ఆధ్వర్యంలో విద్యార్థులకు కొత్త దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతస్థానాల్లో నిలవాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నారని, నిత్య అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కంపెనీ సభ్యులు తిరుపతి, స్వప్న, మాధురి, మునిరాజు, ట్రస్టు చైర్మన్ సింగపురం ప్రేమ్‌కుమార్, జడ్పీఎస్ఎస్ పాఠశాలహెచ్ఎం గణేష్‌రెడ్డి, కస్తూర్బా పాఠశాల ఇన్‌చార్జి యాదలక్ష్మీ పాల్గొన్నారు.

## గర్భిణీలు బోధకాల వ్యాధి నివారణ మాత్రలు వాడవద్దు

**- జోనల్ మలేరియా ఆఫీసర్ డాక్టర్ స్వర్ణలత**

*స్టేషన్‌ఘన్‌పూర్, అక్టోబరు 21, ప్రభాతవార్త:*
డివిజన్‌కేంద్రంలో కమ్యునిటీ హెల్త్‌సెంటర్ పరిధిలో నిర్వహించే ఎండిఏ బోధకాల వ్యాధి నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం జోనల్ మలేరియా ఆఫీసర్ డాక్టర్ స్వర్ణలత పరిశీలించారు. ఈసందర్భంగా డాక్టర్ స్వర్ణలత మాట్లాడుతూ రెండుసంవత్సరాల లోపు ఉన్నటువంటి పిల్లలు అలాగే గర్భిణీలు ఈ మాత్రలు వాడవద్దని సూచించారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీవాణి మాట్లాడుతూ మండలం మొత్తంలో 150టీమ్‌లు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ టీమ్‌లు ఇంటింటికి వచ్చి బోధకాల నివారణ మాత్రలు డీసీఈ, అల్బెండజోల్ మాత్రలు మింగించడం జరుగుతుందన్నారు. మండలంలో శుక్రవారం వరకు 78శాతం మందికి ఈ మాత్రలు మింగించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఈనెల 28వరకు కొనసాగుతుందని డాక్టర్ శ్రీవాణి తెలిపారు.



## మృతుల కుటుంబాలకు భరోసా ఇచ్చిన మాజీ డిప్యూటీసీఎం

*జఫర్‌గడ్, అక్టోబరు 21, ప్రభాతవార్త:*
మండలంలోని పలుగ్రామాల్లో మృతిచెందిన కుటుంబాలను ఎమ్మెల్సీ కడియం శ్రీహరి పరామర్శించి ఆర్థికసాయం అందించారు. జఫర్‌గడ్



మండలకేంద్రంలోని వడ్డెగూడెంలో బండ్ల లక్ష్మీ, ఎలమకంటి నరేందర్ ఇటీవల మరణించగా వారి చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం కుటుంబ సభ్యులను కడియం శ్రీహరి పరామర్శించి రూ.5వేలు ఆర్థికసాయం అందచేశారు. అదేవిధంగా హిమ్మత్‌నగర్ గ్రామంలోప్రతాప్‌రెడ్డి తల్లి సోమనర్సమ్మ ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తిమ్మాపూర్ గ్రామంలో పులికల్పన మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థికసాయం అందచేశారు. అనంతరం ఎస్సీ కాలనీలో పర్యటించగా పలు సమస్యలను కాలనీవాసులు కడియం శ్రీహరి దృష్టికి తీసుకరాగా వాటిని పరిష్కరించే దిశగా కృషిచేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ తీగల కరుణాకర్‌రావు, సర్పంచ్ మల్లయ్య, జైపాల్‌రెడ్డి, నాయకులు రాజేష్‌నాయక్, మోహన్‌రావు, యాదగిరి, అశోక్, తిరుపతిరెడ్డి, శ్రీనివాస్, ఎంపీటీసీ దేవేందర్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఓపెన్‌హౌస్ నిర్వహించిన సీఐ

*స్టేషన్‌ఘన్‌పూర్, అక్టోబరు 21, ప్రభాతవార్త:*
అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా స్టేషన్‌ఘన్‌పూర్ పోలీస్‌స్టేషన్‌లో సీఐ అల్లె రాఘవేందర్ స్థానిక బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఓపెన్‌హౌస్ కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం జరిగిన ఈ



కార్యక్రమంలో సీఐ మాట్లాడుతూ ఈ ఓపెన్‌హౌస్ నిర్వహించడానికి ముఖ్య కారణం పోలీసువారి విధుల గురించి, పోలీస్‌స్టేషన్‌లో ఉండేటువంటి ఆయుధాల పనితీరు, వివిధరకాల వర్టికల్స్ రిసెప్షన్ ఆఫీసర్, స్టేషన్ ఇన్‌చార్జి బాధ్యతలు వివిధ రకాల డ్యూటీల గురించి విద్యార్థులకు వివరించారు.అదేవిధంగా విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సీఐ వివరంగా సమాధానం చెప్పారు. ఇంట్లో ఏదైనా ఇబ్బంది కలిగినా, ఆకతాయిలు అమ్మాయిలను ఈవ్‌టీజింగ్ చేసినా వెంటనే 100 డయల్ చేయాలని లేకపోతే పోలీస్‌స్టేషన్‌కు రావాలని విద్యార్థులకు సూచించారు. పోలీస్ సిబ్బంది 24గంటలు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. ఈ ఓపెన్‌హౌస్ కార్యక్రమంలోఎస్ఐ బి.శ్రావణ్‌కుమార్, ఏఎస్ఐ రాజమౌళి, హెడ్‌కానిస్టేబుల్ ఖాజా, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఢిల్లీలోజనగామ చిన్నారుల కూచిపూడి ప్రదర్శన

*జనగామ, అక్టోబరు 21, ప్రభాతవార్త:*
జనగామ పట్టణంలోని పద్మనైన కూచిపూడి కళాక్షేత్రానికి చెందిన చిన్నారులు కూచిపూడి ప్రదర్శనతో ఢిల్లీలో అదరగొట్టారు. అబ్దుల్‌కలాం జయంతిని పురస్కరించుకుని ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో వారం రోజుల పాటు సలాం టు కలాం పేరుతో సాంస్కృతిక కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా జనగామ పట్టణానికి చెందిన చిన్నారులు గురువారం రాత్రికూచిపూడి ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. అనంతరం వీరికి మెమోంటోలు ఇచ్చి సత్కరించారు.



# గృహాల సేకరణకు పిఎన్ ప్రకటన జారీ చేయాలి

**-నోటిఫికేషన్ విడుదల చేయకుంటే ఆందోళనలు చేపడుతాం**

**-ఆర్డీఓకు వినతిని అందజేసిన భూనిర్వాసితులు**



మల్హర్‌రావు, అక్టోబర్ 21, ప్రభాతవార్త

మండలకేంద్రమైన తాడిచర్లలోని టియస్ జెన్‌కో బ్లాక్-1కు 500మీటర్ల డేంజర్ జోన్ పరిధిలోని నివాస గృహాలు, భూముల సేకరణకు వెంటనే పిఎన్ ప్రకటన జారీ చేయాలని, నోటిఫికేషన్ విడుదల చేయకుంటే ఉధృతంగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని కాపురం, తాడిచర్ల భూనిర్వాసితులు శుక్రవారం భూపాలపల్లి ఆర్డీఓ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఓపెన్ కాస్ట్‌కు 500మీటర్ల డేంజర్ జోన్‌లో ఉండడం వల్ల ఓసిపి బ్లాస్టింగ్ పేలుళ్ల వల్ల తమ ఇంటి గోడలు కూలిపోతున్నాయని, బ్లాస్టింగ్ వల్ల వెదజల్లే కెమికల్స్ వల్ల అనేక రోగాల భారిన పడుతూ నరకయాతన అనుభవిస్తున్నామని, అనేకసార్లు తమ గోడు విన్నవించినా పట్టించుకోవడం లేదని అన్నారు. ఈఏడాది ఆగష్టు 25న కలెక్టర్ భవేష్ మిశ్రాకు, ఆర్డీఓకు వినతిపత్రాలు అందజేశామని, సెప్టెంబర్ 30లోగా నోటిఫికేషన్ వేస్తామని నిర్వాసితులకు ప్రజల సమక్షంలో జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చిన అయినప్పటికి నోటిఫికేషన్‌కు సంబంధించి ఎలాంటి స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఈనెల చివరి లోగా పిఎన్ నోటిఫకేషన్ జారీ చేయాలని, అలాగే మిగులు భూములు సేకరించి పరిహారం చెల్లించాలని, లేకుంటే ఓసిపి మైన్ ఆవరణలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో భూనిర్వాసితుల కమిటీ ప్రధాన కార్యదర్శి అక్కపాక సమ్మయ్య, నిర్వాసితులు అర్ని సత్యనారాయణ, బండి స్వామి, రామిడి గట్టయ్య, బొబ్బిలి రమేష్, రామిడి రాజసమ్మయ్య, గట్ల సత్యనారాయణ, పన్నాల ఓదేలు, మేడిపెల్లి తిరుపతి పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన ఎంపిపి

చిట్యాల, అక్టోబర్ 21, ప్రభాతవార్త



మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో నిర్మించనున్న సిసి రోడ్డు పనులను ఎంపిపి దావు వినోద-వీరారెడ్డి, ఎంపిడిఓ రామయ్య శుక్రవారం ప్రారంభించారు. కార్యాలయ ఆవరణలో వర్షపు నీరు నిలిచి వాహనాలకు ఇబ్బందులు తలెత్తడంతో గ్రహించిన ఎంపిపి రూ.12లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టారు. ఈమేరకు పనులు ప్రారంభించి రోడ్డు పనులను పూర్తి చేశారు. దీంతో వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపిఓ రామకృష్ణ, ఏఈ రవికుమార్, వైస్ ఎంపిపి నిమ్మగడ్డ రాంబాబు, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు జంబుల తిరుపతి, కో-ఆప్షన్ సభ్యుడు రాజ్ మహమ్మద్, సూపరింటెంట్ హుస్సేన్, టిఆర్ఎస్ నాయకుడు కటుకూరి నరేందర్, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య జిల్లా ఉపాధ్యక్షుడిగా కిషోర్

సుజాతనగర్, అక్టోబర్ 21 - ప్రభాతవార్త:

ఆర్యవైశ్య జిల్లా ఉపాధ్యక్షుడిగా సుజాతనగర్ గ్రామానికి చెందిన చిట్లూరి కిషోర్‌ను నియమించారు. మండలంలోని సిరిపురం గ్రామంలో శ్రీ సోమేశ్వర ఆలయంలో జిల్లా అధ్యక్షులుగా చారుగుండ్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ గగురువారం నిర్వహించారు. జిల్లా ఉపాధ్యక్షుడిగా చిట్లూరి కిఓర్‌ను నియమించి నియామక పత్రాన్ని అందించారు. తనపై నమ్మకంతో జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమించినందుకు జిల్లా అధ్యక్షుడితో పాటు మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. రేపాక వెంకన్న, కంచర్ల కామేశ్వరరావు, సుగ్గాల రామారావు, మిర్యాల రామకృష్ణ, మిర్యాల సత్యనారాయణ, అన్నవరపు పూర్ణచందర్‌రావు, సుగ్గాల జయప్రకాష్‌లు పాల్గొన్నారు.

## బాల కార్మికుల నిర్మూలనపై అవగాహన సదస్సు

రేగొండ, అక్టోబర్ 21, ప్రభాతవార్త



గ్రామాలలో బాల కార్మికులను నిర్మూలించడం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని అక్కల రమేష్ అన్నారు. మండలంలోని తిరుమలగిరి, రంగయ్యపల్లి గ్రామాలలో జిల్లా ప్రజా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోడం సురేష్ అధ్యక్షతన పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో పియు అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ అక్కల రమేష్ పాల్గొని మాట్లాడారు. బాల కార్మికులు లేకుండా చూడడం కొరకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని, బాల కార్మికులు ఎవరైనా పత్తి పంటలో 14సంవత్సరాల లోపు పిల్లలు తల్లిదండ్రుల సంరక్షణలో తేలికపాటి పనులు చేయాలే తప్పా 14నుంచి 18సంవత్సరాల లోపు ఉన్నటువంటి పిల్లలు ప్రమాకరమైనటువంటి పనులైన యంత్రాల, దగ్గర పిచికారిలో, కరెంటు మోటర్ల దగ్గర బరువైనటువంటి పనులలో చేయకూడదని అన్నారు. గ్రామాలలో వ్యవసాయం చేస్తున్నటువంటి రైతులకు సామాజిక అంశాలపై అవగాహన కల్పించాలని సూచించారు. అదేవిధంగా పార్యవరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ వ్యవసాయ క్షేత్రాలలో అదనపు ఆదాయంను సమకూరున,కోవడం కోసం పండ్ల తోటలను సాగు చేయడమే కాకుండా వరద నీటికి భూసారం కొట్టుకపోకుండా ఉండాలంటే చుట్టూరంగా మొక్కలను నాటుకోవాలని తల్లిదండ్రులకు విద్యార్థులు వివరించి చెప్పాలని అన్నారు. అనంతరం పాఠశాల నుండి గ్రామ పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించి రైతులకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాసా చారి, దేవేందర్ రెడ్డి, మమత, రమాదేవి, రవీందర్ రెడ్డి, గీతారాణి, రఘుపతి, మారి స్వచ్ఛంధ సేవా సంస్థ ప్రాజెక్టు క్షేత్ర సదుపాయకర్తలు సాదు తిరుపతి, లాంచని రమాదేవి, తోటకూరి సుజాత, గజ్జెల దీప, పల్నాటి రాంబాబు, గ్రామ రైతులు లాంచని దేవేందర్, వంగ భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు గోమాసే పరామర్శ

కాటారం, అక్టోబర్ 21, ప్రభాతవార్త



మండలంలోని బీరెల్లి లచ్చక్క, డోలి ఎర్ర మల్లక్క, గడ్డల జక్కయ్య, గడ్ల దుర్గక్క కుటుంబాలను శుక్రవారం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ జాతీయ కో-ఆర్డినేషన్ ఛైర్మన్ గోమాసే శ్రీనివాస్ పరామర్శించారు. ఈసందర్భంగా మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. పరామర్శలో వారి వెంట బీసీ సంక్షేమ సంఘం మంథని నియోజకవర్గ ఇంచార్జ్ దుర్కి కుమార్, చిదినేపల్లి సర్పంచ్ అంతర్గాం రాజమౌళి, తాటి పాముల స్వామి, బొడ్డుల సదాశివ, గంట శ్రవణ్, గంట బాపు, మాచర్ల రాజేందర్, ఎస్సీ, ఎస్టీ, బీసీ నాయకులు ఉన్నారు.




## గుడుంబా పట్టివేత..కేసు నమోదు

పలిమెల(కాటారం), అక్టోబర్ 21, ప్రభాతవార్త



పలిమెల మండలంలోని సర్వాయిపేట గ్రామానికి చెందిన బౌతు సమ్మక్క అనే మహిళకు చెందిన కిరాణ దుకాణంలో ఆరు లీటర్ల గుడుంబాను పట్టుకున్నట్లు పలిమెల ఎస్ఐ కె.అరుణ్ శుక్రవారం తెలిపారు. పట్టుబడిన ఆరు లీటర్ల గుడుంబాను సీజ్ చేసి సదరు మహిళపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ అరుణ్ తెలిపారు. ఎస్ఐతో పాటు సివిల్, సిఆర్‌పిఎఫ్ జవాన్‌లు ఉన్నారు.

## కాళేశ్వర ప్రాజెక్టు మోటర్లను రిపేర్ చేయించాలి

**-మాలభేరి రాష్ట్ర కన్వీనర్ పీక కిరణ్**

కాటారం, అక్టోబర్ 21, ప్రభాతవార్త

మహదేవపూర్ మండలంలోని మేట్‌పల్లి గ్రామపంచాయతీ పరిధిలో గల బీరసాగర్ వద్ద గల పంప్‌హౌజ్‌లో గత నాలుగు నెలలుగా వరద నీటిలో పెద్ద మోటర్లు నాలుగు మునిగి చెడిపోయాయని, వెంటనే వాటిని రిపేరు చేయించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మాలభేరి రాష్ట్ర కన్వీనర్ పీక కిరణ్ వినతని అందజేశారు. కాళేశ్వర-ముక్తీశ్వర ఎత్తిపోతల పథకం(చిన్న కాళేశ్వరం)కు 2008లో శంకుస్థాపన చేశారని, ప్రాజెక్టుకు సంబంధించిన 60శాతం పనులు పూర్తి అయ్యాయని, వెంటనే మొత్తం పనులను పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని కోరారు. కిరణ్ వెంట తెలంగాణ రిపబ్లికన్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పొనగంటి మధూకర్ ఉన్నారు.



## తడిపొడి చెత్తపై అవగాహన కార్యక్రమం

పాల్వంచ, అక్టోబర్ 21 - ప్రభాతవార్త:

పాల్వంచ మున్సిపల్ కార్యాలయంలో స్వచ్ఛ సర్వేక్షన్ 2023, ఎస్‌బీఎం 2.0, స్వచ్ఛతకి దో రంగ్, హరగిల సుఖానిలాలో భాగంగా శుక్రవారం నిర్వహించారు. తడి చెత్త, పొడి చెత్తపై అవగాహన కల్పించారు. మున్సిపల్ కార్యాలయంలో వేస్ట్ టూ ఆర్ట్ పోటీలు కూడా నిర్వహిం చారు. ఈ పోటీల్లో పాల్వంచ పట్టణానికి సంబంధించిన స్కూల్ విద్యా ర్థులు, మహిళా సంఘాల వారు పాల్గొన్నారు. వారందరూ కూడా పొడి చెత్తతో కళాకృతులను తయారు చేసి వాటిని ప్రదర్శించారు. ఈ కళాకృ తులను మున్సిపల్ కమిషనర్ సందర్శించి వాటిలో ఉత్తమ వాటిని సెలెక్ట్ చేయడం జరిగింది. ఈ పోటీల్లో పాల్గొన్న వారికి ప్రశంసా పత్రాన్ని అందించారు. మున్సిపల్ కమిషనర్, ఇతర మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## బీసి కులగణనపై స్పష్టత ఇవ్వాలి

*మొగుళ్ళపల్లి,అక్టోబర్21,(ప్రభాతవార్త):*

బీసి కులగణనపై కాంగ్రెస్ పార్టీ స్పష్టత ఇవ్వాలని బీసి సంక్షేమ సంఘం భూపాల పల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ బీసి కులగణనపై పార్లమెంట్ లోపల.. బయటా మాట్లాడలేదని,పార్టీ తరుపున కనీసం లేఖ రాయలేదని విమర్శించా చారు. జోడో యాత్ర చేస్తున్న రాహుల్ గాంధీ బీసిల లెక్కల స్పందించాలని, బిజెపి, కాంగ్రెస్ బీసి కులగణనపై నాటకాలా డుతున్నాయన్నారు.

## మహాత్మునికి తీరని అవమానం

### -గాంధీ విగ్రహం ధ్వంసం

*ములకలపల్లి, అక్టోబర్ 21 (ప్రభాతవార్త :*



ములకలపల్లి మండలకేంద్రంలోని పల్లెప్రకృతివనం వద్ద ఉన్న మహాత్మగాంధీ విగ్రహాన్ని గుర్తుతెలియని దుండగులు ధ్వంసం చేశారు. శుక్రవారం తెల్లవారుజామున అటుగా వాకింగ్‌కు వెళుతూ స్థానికులు చూడగా మహాత్ముని విగ్రహం నుంచి తల వేరుగా పడి ఉండటాన్ని గమనించారు. కొంతకాలంగా పార్కుల్లో అసాంఘీక కార్యకలాపాలు జరుగుతున్నాయని, స్థానికుల నుంచి విమర్శలు సైతం రావడంతో దుండగులు పార్కులోకి ప్రవేశించి మద్యం సేవించి ఈ ఘాతుకానికి పాల్పడినట్లు పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మహాత్మగాంధీ విగ్రహం ధ్వంసం చేసిన వారిని గుర్తించి దుండగులను కఠినంగా శిక్షించాలని టిపిసిసి మెంబర్ మరియు జెడ్పిటీసీ సున్నం నాగమణి, మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ తాండ్ర ప్రభాకరరావు,పాలకుర్తి రత్నభూషనం, పుష్పాల హనుమంతురావు,కొడుమూరి గోపాల్, ములకలపల్లి ఉపసర్పంచ్ శనగపాటి అంజి,పద్దం బుజ్జి,చిలకపాటి చందర్‌రావు,బిక్కుమల వేణు,బండారు పోచాలు ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ సంఘటనపై పోలీసులు సైతం కేసునమోదు చేశారు.

## వ్యవసాయ కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శిగా భాస్కర్‌రావు

*సుజాతనగర్, అక్టోబర్ 21 - (ప్రభాతవార్త):*



వ్యవసాయ కార్మిక సంఘం 3వ మండల మహాసభ తాటి సావిత్రి అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభలో రానున్న రెండేళ్ల కాలంలో పెరిగిన ధరలకు అనుగుణంగా కూలీ రేట్లు 600 ఇవ్వాలని, స్థలం ఉన్న చోట డబుల్ బెడ్‌రూం ఇల్లు కట్టించాలని, చౌక దుకాణాల ద్వారా 14 రకాల వస్తువులు ఇవ్వాలని, భూమి పంచాలని కూలీ పెంచాలని మహాసభలో తీర్మానం చేశారు. ఈ మండల మహాసభలో ప్రధాన కార్యదర్శిగా సుజాతనగర్‌కు చెందిన గండమల భాస్కర్, ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. అధ్యక్షులుగా సోలం నాగరత్నం, ఉపాధ్యక్షులు తాటి సావిత్రి, శారద, మురిపిటి నాగేష్, సిద్ద నరేందర్, ఆకునూరి పద్మలు పాల్గొన్నారు.

## ముదిరాజ్‌ల ఆర్థికాభివృద్ధికి సీఎం కేసీఆర్ కృషి

### 75ఏళ్లల్లో ముదిరాజ్ లకు రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు
### 7ఏళ్లగా ఉచిత చేప పిల్లలను అందిస్తున్న సీఎం కేసీఆర్

*వేలేర్ అక్టోబర్ 21 (ప్రభాతవార్త):*



ముదిరాజ్‌ల ఆర్థికాభివృద్ధికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య అన్నారు. మండలంలోని పిచర, వేలేరు తదితర గ్రామాల్లోని చేరువులలో రాష్ట్ర ప్రభుత్వం ముదిరాజ్ లకు ఉచితంగా అందిస్తున్న చేప పిల్లల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే రాజయ్య ముఖ్యఅతిధిగా హజరై శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 75 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో ఏనాడు ఏప్రభుత్వం కూడా ముదిరాజ్‌ల కోసం ఏమీ చెయ్యలేదు. కానీ ఏడున్నార సంవత్సరాల కాలంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ముదిరాజ్‌ల కోసం ఆరు ఆర్థిక పరిపుష్టి సాధించడానికి అనేక కార్యక్రమాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని తెలిపారు. ముదిరాజులను అన్ని రంగాలలో ముందుకు తీసుకుపోవడానికి వారి ఆర్థిక పరిపుష్టి పెంపొందించుటకు ఏడు సంవత్సరాలుగా ముదిరాజుల కోసం ఉచిత చేప పిల్లలు,రొయ్య పిల్లలను సీఎం కేసీఆర్ ఉచితంగా పంపిణీ చేస్తున్నారని అన్నారు. భారతదేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో లేని విదంగా ఉచిత చేపపిల్లల్ని పంపిణీ చేస్తూ, దళారుల చేతిలో మోసపోకుండా ప్రతి సంవత్సరం దాదాపు కోటి చేపపిల్లల్ని ఇచ్చి అనేకరకాలుగా వాటి పోషణ కోసం, వాటిని పట్టడం కోసం వలలను, పట్టిన చేపలను అమ్మడానికి వాహనాలను సమకూర్చి ముదిరాజ్‌ల అభివృద్ధికి కృషి చేస్తున్నాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సమ్మిరెడ్డి, జడ్పిటీసీ చాడ సరితారెడ్డి, సర్పంచ్ ల ఫోరమ్ మండల అధ్యక్షుడు కాయిత మాధవరెడ్డి, ఆత్మజిల్లా చైర్మన్ కీర్తి వెంకటేశ్వర్లు, మండల కో ఆర్డినేటర్ మల్కిరెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, జిల్లా మత్స్యశాఖ అధికారులు విజయభారతి, వేలేరు మత్స్యశాఖ సంఘం అధ్యక్షుడు ఇత్తబోయిన సంపత్ ఎంపిపివో రవీందర్, సర్పంచ్ లుమ్మాక రవీందర్, రమేష్, రాంచందర్, ఎంపిటిసిలు ఒక్తుల జ్యోతి, ఇట్టబోయిన సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## బెటాలియన్‌లో పోలీస్ అమరవీరులకు ఘన నివాళులు

### కమాండెంట్ డి.శివ ప్రసాద్ రెడ్డి

*మామునూరు, అక్టోబర్ 21 (ప్రభాతవార్త):*



వరంగల్ జిల్లా మామునూరు నాలుగవ పోలీస్ బెటాలియన్ క్యాంప్ నందు పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా బెటాలియన్ ఆవరణలోని అమరవీరుల స్థూపం వద్ద నాలుగో బెటాలియన్ కమాండెంట్ డి.శివప్రసాద్ రెడ్డి ఐదో బెటాలియన్ అడిషినల్ కమాండెంట్ పెద్ద బాబు ఆధ్వర్యంలో అమరవీరుల పుష్పాలతో శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం స్మృతి పరేడ్ ద్వారా అమరులైన పోలీస్ అధికారులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ అమరులైన పోలీస్ కుటుంబాలకు పోలీస్ డిపార్ట్మెంట్ ఎప్పుడూ కూడా అండగా ఉటుందని, విధి నిర్వహణలో ప్రాణాలు వదిలిన వాని ప్రాణత్యాగం వ్యర్థం కాదని, అన్ని ఉద్యోగాల కన్నా పోలీస్ ఉద్యోగం కుటుంబానికి వ్యక్తిగత జీవితానికి కఠినంగా ఉంటుందని పోలీస్ డిపార్ట్‌మెంట్‌కు యువత ఆసక్తి చూపుతున్నారని గత సంవత్సరం నుంచి ఇప్పటివరకు అమరులైన పోలీస్ అధికారులను జ్ఞప్తికి తెచ్చారు. 1969 బారతన చైనా యుద్ధం సందర్భంగా యుద్ధం చివరలో కొంత మంది అధికారులు వీరోచిత పోరాటాన్ని గుర్తుగా అక్టోబర్ 21న అమరవారుల సంస్మరణ దినం జరుపుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ జయరామ్, బిక్షపతి, మాలయ్య, సదానందం, ఎ. కల్పన, చంద్రకళ, బెటాలియన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బంగారుతెలంగాణ సాధన కోసం శ్రమిస్తున్న సీఎం

*జూలూరుపాడు, అక్టోబర్ 21 - (ప్రభాతవార్త):*



బంగారు తెలంగాణ సాధన కోసం సీఎం కేసీఆర్ శ్రమిస్తున్నారని వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని వినోభానగర్, గుండెపుడి, కాకర్ల, రాజారావుపేట, దండుమిట్టతండా, పాపకొల్లు, మాచినేనిపేట, రాజారావుపేట తదితర గ్రామాల్లో నిర్మించిన సీసీ రోడ్లను ఆయన ప్రారంభించారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ది అన్ని వర్గాల సంక్షేమమే సీఎం కేసీఆర్ లక్ష్యమని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వేల కోట్లు వెచ్చించి పలు అభివృద్ధి పథకాలు, సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని అన్నారు. అభివృద్ధిని చూసి ఓర్వలేకనే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అడుగడుగునా అడ్డుకుంటుందని ఆరోపించారు. న్యాయబద్ధంగా రాష్ట్రానికి రావాల్సిన అభివృద్ది నిధులు వాటాను ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లావుడ్యా సోని, జెడ్పీటీసీ కళావతి, సొసైటీ చైర్మన్ లేళ్ల వెంకటరెడ్డి, పీఆర్ డీఈ సత్యనారాయణ, ఎంపీడీవో తాళ్లూరి రవి, తహసీల్దార్ లూథర్ విల్సన్, ఆర్అండ్‌బీ ఇంజనీర్ లక్నాయక్, ఎఫ్ఆర్‌వో ప్రసాద్‌రావు, చౌడం నరసింహారావు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## పెట్రోల్ బంక్ సమీపంలో క్రాకర్స్ షాపు ఏర్పాటు

*పాల్వంచ, అక్టోబర్ 21 - (ప్రభాతవార్త):*

పాల్వంచ పట్టణంలో రెండు పెట్రోల్ బంకుల సమీపంలో దీపావళి టపాసుల షాపులను ఏర్పాటు చేస్తున్నారని, వీటిని వెంటనే తొలగించాలని కోరుతూ పాల్వంచకు చెందిన వెల్లండి రాజేష్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. చిన్న ప్రమాదం జరిగినా రెండు పెట్రోల్ బంకులు పక్కనే ఉండటం మూలంగా పెను ప్రమాదం వాటిల్లే పరిస్థితి ఉందని, వెంటనే ఈ షాపుల అనుమతులను రద్దు చేయాలని కోరారు. తమ రోడ్డుకు అవతలివైపు హెచ్‌పీ పెట్రోల్ బంక్ రెండు పెట్రోల్ బంకులు ఉన్నాయని, ఈ క్రాకర్స్ షాపు ఇక్కడ ఏర్పాటు చేస్తే చిన్న అగ్ని ప్రమాదం వాటిల్లినా సమీపంలో ఉన్న పెట్రోల్ బంకులకు మంటలు వ్యాప్తి చెంది పెను ప్రమాదం వాటిల్లే పరిస్థితి ఉందని, అదే విధంగా ఈ షాపులు అతి సమీపంలో 83కేవీ కరెంట్ వైర్‌లైన్ కూడా ఉందని, ఈ విషయాలను గమనించి ఇక్కడ ఏర్పాటు చేస్తున్న షాపులను తొలగించి ఎటువంటి ప్రమాదం వాటిల్లకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని వేడుకున్నారు.



ఇంటికి ఎడమ వైపున రిలయన్స్ పెట్రోల్ బంక్

# తొర్రూరు వార్త

## ఓబిసిసెల్ మండల అధ్యక్షులుగా వరిపెల్లి

**నెల్లికుదురు,అక్టోబర్ 21,ప్రభాతవార్త**

మండల కేంద్రానికి చెందిన వరిపెల్లి పూర్ణచందర్‌ను కాం గ్రేస్‌పార్టీ ఓబిసిసెల్ మండల అధ ్యక్షులుగా నియమించినట్లు ఓబిసిసెల్ జిల్లా



అధ్యక్షులు మేఖల వీరన్న ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పూర్ణచందర్ మాట్లాడుతూ...మండలంలో కాంగ్రేస్‌పార్టీ బలోపేతానికి ఓబిసి సెల్ మండల అధ్యక్షులు ఆహార్నిషలు కృషిచేస్తామన్నారు. తన నియమకానికి సహకరించిన మాజీ మంత్రి బలరాంనాయక్, పార్టీ అధికార ప్రతినిధి తేజానాయక్, డిసిసి అధ్యక్షులు భరత్‌చందర్‌రెడ్డి, మహిళా కాంగ్రేస్ అధ్యక్షురాలు నూనావత్ రాధ, నెల్లికుదురు మాజీ జడ్పిటీసి ఎచ్ వెంకటేశ్వర్లు, ఎంపిటీసి సంఘం రాష్ట్రప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల గుట్టయ్యగౌడ్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పోలీసు అమరుల త్యాగాలు మరువలేనివి

**పెద్దవంగర,అక్టోబర్ 21,ప్రభాతవార్త**

పోలీసు అమరుల త్యాగాలు మరువలేనివని స్థానిక ఎస్సై రియాజ్‌పాష అన్నారు. శుక్రవారం పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో



బాగంగా మండల కేంద్రంలోని విద్యావనరుల కేంద్రంలో విద్యార్థులకు వ్యాసరచణ, క్విజ్ పోటీలను నిర్వహించి, భహుమతులు అందచేశారు. అనంతరం అమరులైన పోలీసులను స్మరిస్తూ క్రోవ్వత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి బిక్షపతి, ఉపాద్యాయులు యాకన్న, కవిరాజు, సంతోష్, ఎర్ర వెంకన్న, సురేష్, హ్యూమన్‌రైట్సు చైర్మెన్ మంగళ ంపెల్లి హుస్సెన్, మండల అధ్యక్షులు కుమ్మరి రాంమూర్తి, ప్రెస్‌క్లబ్ గౌరవ అధ్యక్షులు భధ్రయ్యచారీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం

**చిన్నగూడూరు,అక్టోబర్ 21, ప్రభాతవార్త**

ఈ నెల 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో జయ్యారం గ్రామంలో బొడ్రాయి సెంటర్ నుండి సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ సెంటర్ వరకు శుక్రవారం కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించినట్లు ఎస్సై బి.రవి అన్నారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనిదని, దేశ రక్షణ కోసం, ప్రజల రక్షణ కోసం ఎల్లప్పుడూ పోరాటం చేస్తారన్నారు. భారత్ - చైనా సరిహద్దులోని అక్షయ్ చిన్ ప్రాంతంలో 16 వేల అడుగుల ఎత్తున రక్తం గడ్డకట్టే మంచు పర్వతాల మధ్యన అమరవీరులు ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాటం చేస్తూ దేశాన్ని రక్షిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచ్ వల్లూరి వెంకట్ రెడ్డి, వల్లూరి కృష్ణారెడ్డి, కోఆపరేటివ్ బ్యాంక్ మాజీ సభ్యులు చెవుల ముత్తయ్య, మునిగంటి వెంకన్న, గూదె వీరన్న, రమేష్, పోలీసు సిబ్బందులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషిచేయాలి

**నర్సింహులపేట,అక్టోబర్ 21,ప్రభాతవార్త**

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక ్కరు కృషిచేయాలని మండల



నోడల్ అధికారి శ్రీలత అన్నారు. శుక్రవారం మండలంలోని ప్రాథమిక పాఠశాల గోపతండ, అమీర్యతండ, ఇల్లందుకుంటతండ పాతవాల, పెద్దనాగారం పాఠశాలలను సందర్శించిన అనంతరం బేస్‌లైన్ రిజిస్టర్లను, హాజరు పట్టికలను ఉపాద్యాయుల పిరియడ్ ప్లానులను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ...విద్యార్థుల తరగతి గదికి తగ్గట్లుగా విద్యాసామర్థ్యాలను పెంచేందుకు ఉపాద్యాయులు కృషిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌పి శేషుకుమార్, ఎచ్ఎం చంద్రకళ, అనిత, స్వాతి, మురళీధర్‌పాల్గొన్నారు.

## ఆటలు మాసనికొల్లాసానికి తొడ్పడుతాయి



**నర్సింహులపేట,అక్టోబర్ 21,ప్రభాతవార్త**

ఆటలు మాసనికొల్లాసానికి తొడ్పడుతాయని తొర్రూరు డిఎస్పీ రఘు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో అమరవీరుల దినొత్సవంలో బాగంగా గరుడ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బ్యాడ్మింటన్ క్రీడా పోటీలను ప్రారంభించి జ్యోతి ప్రజ్వాలన చేసిన అనంతరం డిఎస్పీ మాట్లాడుతూ...క్రీడలతో శారీరక వ్యాయామంతోపాటు దృడమైన శరీర దారుధ్యం లబిస్తుందన్నారు. అనంతరం పోలీసు అమరవీరుల దినొత్సవంను పురష్కరించుకుని క్రొవ్వత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐ కరుణాకర్, ఎస్సై మంగిలాల్, గరుడ అధ్యక్షులు ఎరనాగి కిషోర్, డాక్టర్లు వెంకన్న, అనీల్, అమ్రు, పోలీసు సిబ్బంది క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిబంధనలు పాటించాలి

**దంతాలపల్లి,అక్టోబర్ 21, ప్రభాతవార్త**

ప్రభుత్వ నిబంధనలు ప్రతి ఒక్కరు పాటించాలని, చట్టవిరుద్ధమైన గుడుంబా తయారి చేసినవారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ సిఐ వరద శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండలంలోని వేములపల్లి, ధనకొండ, దంతాలపల్లితో పాటు పలు గ్రామాలలో గుడుంబా తయారీ ద్వారా వచ్చే నష్టాలపై కళాబృందంతో అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాలలో కొంతమంది గుడుంబా తయారుచేస్తూ వ్యాపారంగా మారుస్తున్నారని గతంలో అనేకమార్లు చెప్పినప్పటికీ మార్పు రావడం లేదన్నారు. ఇప్పటి నుండి గుడుంబా కాచి విక్రయాలు జరిపినట్లు సమాచారం అందితే ఖచి ్చతంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సైలు శ్రీనివాస్, రవళి, సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు పోలీస్ స్టేషన్‌లో రక్తదాన శిభిరం

**దంతాలపల్లి, అక్టోబర్ 21, ప్రభాతవార్త**

పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ ఈ నెల 21 నుండి 31 తేదీ వరకు అనేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని దానిలో భాగంగానే నేడుపోలీస్ స్టేషన్ ఆవరణలో రక్తదాన శిభిరం ఏర్పాటుచేశామని ఎస్సై జగదీశ్వర్ శుక్రవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ శిభిరంలో ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేయాలని కోరారు.

## ఫైలేరియా వ్యాధి నివారణకు సహకరించాలి

**దంతాలపల్లి, అక్టోబర్ 21, ప్రభాతవార్త**



సమాజంలో ప్రతి ఒక్కరు ఫైలేరియా వ్యాధి నివారణకు కృషి చేయాలని మండల వైద్యాధికారి వేద కిరణ్ అన్నారు. శుక్రవారం మండలంలోని వైద్యారోగ్య కేంద్రంలో ఆయన మాట్లాడుతూ 2 సంవత్సరాల నుండి 25 సం॥లు ఉన్నవారు ఫైలేరియా నివారణకు మందులు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా వేసుకోవాలని కోరారు. ప్రతి గ్రామంలో ప్రజాప్రతినిధులతో పాటు వైఐద్యారోగ్య సిబ్బంది, అంగన్వాడీ సిబ్బందులు ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలన్నారు. ఈ సమావేశంలో బాలాజీ, చలపతి, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## లేగ దూడను చంపిన చిరుత పులి

### - భయాందోళనలో రైతులు, గ్రామస్తులు

**తంగళపల్లి, ప్రభాతవార్త :**



తంగళపల్లి మండలంలోని ఇందిరానగర్‌లో లేగ దూడను చిరుత పులి చంపితిన్న ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే గ్రామానికి చెందిన దొగ్గల నాంపల్లికి చెందిన లేగ దూడను పొలం వద్ద చిరుత దాడిచేసి చంపింది. నాంపల్లి ఉదయం పొలం వద్దకు వెళ్లి చూసేవారికి లేగ దూడ చనిపోయి విగత జీవిగా పడి ఉంది. ఈ సమాచారాన్ని గ్రామస్తులకు తెలియజేయడంతో గ్రామ సర్పంచ్ పిట్ల నాగరాజు, సెక్షన్ ఆఫీసర్ భూలక్ష్మి తన సిబ్బందితో సంఘటన స్థలానికి వెళ్లి ఈ ఘటనకు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. ఘటన స్థలంలో చిరుత పాదముద్రలను గుర్తించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, చుట్టుపక్కల రైతులు అప్రమ త్తంగా ఉండాలన్నారు.

## ఘనంగా టిఆర్ఎస్ యువ నేత రాకేష్ రెడ్డి జన్మదిన వేడుకలు

**వీణవంక, ప్రభాత వార్త:**

రాష్ట్ర టిఆర్ఎస్ యువ నేత మండలంలోని నర్సింగాపూర్ గ్రామానికి చెందిన బిల్డర్ కొమ్మిడి రాకేష్ రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం వీణవంక మండల కేంద్రంతో పాటు మండలంలోని నర్సింగాపూర్, పోతిరెడ్డిపల్లి గ్రామాల్లో రాకేష్ రెడ్డి సైన్యం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. రాకేష్ రెడ్డి యువ సైన్యం వ్యవస్థాపకుడు పోతరవేన సతీష్ కుమార్, మహేందర్, రంజీత్, రాజు, కృష్ణం రాజు, శ్రీధర్ రెడ్డి, తేజా రెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల ఆధ్వర్యంలో 5కె రన్

**వీణవంక, ప్రభాత వార్త:**

పోలీసుల అమరవీరుల సంస్మరణ దినాన్ని పురస్కరించుకుని వీణవంక ఎస్ఐ శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని కోర్కల్ గ్రామం నుండి పోలీస్ స్టేషన్ వరకు 5 కె రన్ నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో జమ్మికుంట రూరల్ సిఐ జె. సురేష్, ఇల్లందకుంట ఎస్ఐ తోట తిరుపతి, సర్పంచులు నీల కుమార్, పోతుల నర్సయ్య, మర్రి వరలక్ష్మి స్వామితో ఉప సర్పంచ్ భానుచందర్, వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు, అధికారులు, యువకులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు, విద్యార్థులపై మతిస్థిమితం లేని వ్యక్తి దాడి

### - పోలీసులకు అప్పగించిన స్థానికులు

*గూడూరు, అక్టోబర్ 21, (ప్రభాతవార్త):*
మతిస్థిమితం లేని వ్యక్తి ప్రభుత్వ పాఠశాలలో చొరబడి విద్యార్థులు, ఉపాధ్యాయులపై దాడి చేసి భయభ్రాంతులకు గురి చేసిన సంఘటన శుక్రవారం మండల కేంద్రంలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మతిస్థిమితం లేని వ్యక్తి దాడి చేయగా వెంటనే పోలీసులకు సమాచారమిచ్చి అప్పగించడం జరిగిందని తెలిపారు. అయితే పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు సంఘటనపై విచారణ జరుపుతూ ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన సమయంలో ఒక్కసారిగా పాఠశాలలోకి చొరబడి హల్చల్ చేశారు. అదే సమయంలో భోజనం చేస్తున్న విద్యార్థులు భయభ్రాంతులకు లోనై పరుగులు తీశారు. పాఠశాలలో ఉన్న ముగ్గురు మహిళా ఉపాధ్యాయులు కూడా భయాందోళన చెంది మతిస్థిమితం లేని వ్యక్తిని ప్రతిఘటించే ప్రయత్నం చేశారు. దీంతో అతను మహిళా ఉపాధ్యాయురాలిపై దాడి చేసి రోడ్డుపై నుండి పరిగెత్తి ఛాయ్ హోటల్ వద్ద కూడా కొంతమంది వ్యక్తులపై దాడి చేయడం జరిగింది. దీంతో ఆ వ్యక్తులు కూడా పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ వ్యక్తి హిందీలో మాట్లాడుతూ నాపేరు గణేష్ అని పోలీసులకు చెప్పినప్పటికీ ఏ ప్రాంతానికి చెందినవారో చెప్పలేదని తెలిసింది.



## తిమ్మాపురం గ్రామాన్ని సందర్శించిన అధికారుల బృందం

*గూడూరు, అక్టోబర్ 21, (ప్రభాతవార్త):*
మండలంలోని మారుమూల అటవీ ప్రాంతంలో ఉన్న దొరవారి తిమ్మాపురం గ్రామాన్ని శుక్రవారం అధికారుల బృందం సందర్శించారు. గ్రామానికి సరైన రోడ్డు సౌకర్యాలు లేని పరిస్థితులలో కొంతమేర అధికారులు కాలినడకన గ్రామానికి చేరుకున్నారు. డిఆర్డీవో సన్యాసయ్య, డిటిడివో ఎర్రయ్యల ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులు గ్రామాన్ని సందర్శించిన వారిలో ఉండగా గ్రామస్తులను సమావేశపర్చి వారి బాగోగుల గురించి అడిగి తెలుసుకున్నారు. పూర్తి అటవీ ప్రాంతంలో ఉన్న ఈ గ్రామానికి రవాణా సౌకర్యం లేని కారణంగా వర్షాకాలంలో అత్యవసర వైద్య సహాయం అందించడానికి గాని, రేషన్ సరుకులు పంపిణీ చేయడానికి గాని అవకాశాలు లేనందు వలన జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామాన్ని సురక్షిత ప్రాంతానికి తరలించే విషయంలో ఆలోచిస్తున్నట్లు అధికారులు గ్రామస్తులతో చెపా ్పరు. ఈ క్రమంలో గ్రామస్తులు సానుకూలంగా స్పందించి తమకు పునరావాసం కల్పించే ప్రాంతాన్ని చూపించాలని, అది తమకు అనుకూలంగా ఉన్నట్లయితే అక్కడకు వెళ్లడానికి తాము సిద్ధమని చెప్పారు. గ్రామాన్ని సందర్శించిన వారిలో తహశీల్దార్ అశోక్ కుమార్, ఎంపీవో ప్రసాదరావు, అటవీ శాఖాధికారులు ఉన్నారు.






## బొల్లెపల్లిలో వైద్య శిబిరం

*గూడూరు, అక్టోబర్ 21, (ప్రభాతవార్త):*
మండలంలోని బొల్లెపల్లి గ్రామంలో శుక్రవారం ఉచిత హోమియో వైద్య శిబిరం నిర్వహించారు. గూడూరు హోమియో డిస్పెన్సరీ ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన ఈ వైద్య శిబిరంలో 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి హోమియో మందులు ఉచితంగా పంపిణీ చేశారు. గ్రామ ప్రజలు ఏమైనా ఆరోగ్య సమస్యలతో బాధపడితే గూడూరులోని తమ ఆసుపత్రికి వచ్చి ఉచితంగా వైద్యం చేయించుకోవచ్చని వైద్యాధికారిణి రజిత తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సునీత, పంచాయితీ కార్యదర్శి ధనలక్ష్మి, హోమియో సిబ్బంది అన్వర్, ఇందుమతి, సంజీవరావు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలోనే బ్యాంకు సేవలు

### - యూనియన్ బ్యాంకు మేనేజర్ బన్సీలాల్

*గూడూరు, అక్టోబర్ 21, (ప్రభాతవార్త):*
రైతులు, పొదుపు సంఘాలు, మహిళలు తమ గ్రామాల నుండే నేరుగా బ్యాంకు సేవలు వినియోగించుకునేలా ఏర్పాట్లు చేస్తున్నామని యూనియన్ బ్యాంకు మేనేజర్ బన్సీలాల్ అన్నారు. శుక్రవారం మండలంలోని గోవిందాపురం గ్రామంలో కృషి విజ్ఞాన్ పాఠశాలలో ప్రత్యక్ష లోన్‌మేళా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలో పర్యటించి ట్రెకార్ యూనిట్లు, ముద్ర ఋణాల ధరఖాస్తులను పరిశీలించారు. అదేవిధంగా గ్రామాలలోనే బ్యాంకు సేవలు విస్తృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముడు మోహన్, బ్యాంకు సిబ్బంది, పాల్గొన్నారు.



## పారమిత విద్యార్థుల ఆధ్వర్యంలో కరీంనగర్‌లో కాలుష్య నివారణకు ప్రచారం

*కరీంనగర్ రూరల్, (ప్రభాత వార్త):*
కరీంనగర్ పట్టణంలోని పారమిత హెరిటేజ్ పాఠశాల విద్యార్థులు పర్యావరణ పరిరక్షణకై వినూత్న ప్రచారం చేసి ప్రజలలో అవగాహన కలిపించే ప్రయత్నం చేశారు. గత కొన్నేళ్లుగా ముఖ్యంగా దీపావళి రోజులలో బాణాసంచాలను అధికంగా ఉపయోగించడం వల్ల కాలుష్యం రేటు పెరగడాన్ని గమనించిన కరీంనగర్‌లోని పారమిత హెరిటేజ్ స్కూల్ ఫైర్ క్రాకర్ల ప్రభావాల గురించి అవగాహన కల్పించడానికి వాయు, శబ్ద కాలుష్యాన్ని తగ్గించడానికి యాంటీ క్రాకర్ క్యాంపెయిన్‌ను పెంచడానికి ప్రయత్నిస్తుంది. పారమిత హెరిటేజ్ స్కూల్ విద్యార్థులు గీతాభవన్ చౌరస్తా సమీపంలో పాదాచారుల మధ్య కరపత్రాలను పంపిణీ చేసి, క్రాకర్ వ్యతిరేక నినాదాలు రాసి ప్రచారం చేశారు. కరీంనగర్ ప్రజలకు మట్టి దీపాలను పంపిణీ చేయడం ద్వారా తమ ఆలోచనలను వెలికితెచ్చి, పెయింటింగ్, పోస్టింగ్ మేకింగ్ పోటీల్లో చిన్నారులు పాల్గొన్నారు. పాఠశాల విద్యార్థులు పటాకులు, క్రాకర్ల తయారీ కర్మాగారాల్లో పనిచేసే పిల్లల హక్కులను పరిరక్షించడం, తక్కువ జీవన ప్రమాణ స్థాయిని తగ్గించే వ్యర్థాలను ఉత్పత్తి చేయడం వంటి వాటిని నివారించడం కోసం ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో పిల్లలు ఉత్సాహంగా పాల్గొనడంతో వారం మొత్తం అవగాహన ప్రచారంతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కరీంనగర్ ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి. తిరుమల్, సిబ్బంది పాల్గొన్నారు. పారమిత విద్యాసంస్థ చైర్మన్ డా. ఇ. ప్రసాద రావు, డైరెక్టర్లు రష్మిత ప్రసాద్, అనూకర్ రావు, వినోద్ రావు, వియయం. ప్రసాద్, ప్రధానా చార్యులు డాక్టర్ సంజయ్ భట్టాచార్జీలు పిల్లలు చేస్తున్న కాలుష్య వ్యతిరేక ప్రచారానికి మద్దతు ఇచ్చి అభినందనలు తెలిపారు.



## పాతిపెట్టిన మృతదేహం అస్తిపంజరం వెలికితీత

### -- 2015లో మృతదేహంపై సోదరుడి ఫిర్యాదు

### -- కేసు రీ ఓపెన్ చేసిన పోలీసులు

*మల్యాల, (ప్రభాత వార్త):*
మల్యాల మండలం కొండగట్టు రైల్వే ట్రాక్ ప్రాంతంలో 2015లో దొరికిన మృతదేహం, దానిపై పోలీసులు జరిపిన మరణ కారణాలపై వివరాలు తెలపాలంటూ మృతుని సోదరుడు రాష్ట్ర పోలీస్ డిజిపికి ఫిర్యాదు చేయడంతో శుక్రవారం మల్యాల పోలీసులు కేసు రీ ఓపెన్ చేసి ఈ మేరకు అప్పట్లో ఖననం చేసిన ప్రాంతంలో అస్తిపంజరాన్ని వెలికితీసి డిఎన్ఏ పరీక్షలకు పంపిన సంఘటన ఇది. మల్యాల ఎస్ఐ చిరంజీవి తెలిపిన వివరాల మేరకు... 2015 సెప్టెంబర్‌లో కొండగట్టు రైల్వే ట్రాక్‌పై 16 ఏళ్ల వయసు గల వ్యక్తి మృత దేహం లభించడంతో రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి, మృతుడు జగిత్యాల రూరల్ మండలం మోతె గ్రామానికి చెందిన వాల్వోతు ఉమేష్ చంద్ర 16గా గుర్తించి మల్యాల పోలీస్ స్టేషన్‌కి కేసును బదిలీ చేశారు. కాగా ఈ సంఘటనలపై పోలీసులు విచారణ జరపగా తగిన కారణాలు లభించకపోవడంతో 2021 లో కేసును క్లోజ్ చేశారు. కాగా తన సోదరుడు మృతిపై కారణాలు కావాలంటూ మృతుడి అన్న రవిచంద్ర గత నెల 22న రాష్ట్ర డిజిపికి అప్పీలు చేసుకోగా, జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు ఈ కేసుపై తిరిగి పరిశోధన జరపాలని ఆదేశాలు రావడంతో మల్యాల సిఐ రమణమూర్తి ఆధ్వర్యంలో పోలీసులు స్థానిక తహశీల్దార్, కేమ్ వైద్యులు ఆధ్వర్యంలో అస్తి పంజరాన్ని బయటకు తీసి డిఎన్ఏ పరీక్షలకు అవసరమైన భాగాలను సేకరించి పరీక్షలకు తరలించినట్లు ఎస్ఐ చిరంజీవి తెలిపారు.



## స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా తడి చెత్త, పొడి చెత్తపై అవగాహన

### -- పరిసరాల పరిశుభ్రతమే మన లక్ష్యం

### -- మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు

*జమ్మికుంట, (ప్రభాత వార్త):*
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 4వ వార్డులో మహిళలకు తడి, పొడి చెత్తను వేర్వేరుగా చేసి మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు అన్నారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని 4వ వార్డులో ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థులు వారి తల్లిదండ్రులు స్థానిక మహిళలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను మహిళలను ఉద్దేశించి మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు మాట్లాడుతూ... మీరు మీ కుటుంబాలు ఆరోగ్యంగా ఉండాలంటే మన ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అలాగే ఇంటిలో కూడా ఎప్పటికప్పుడు నిల్వ ఉన్న నీటిని మారుస్తూ దోమలు రాకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం ప్రతి ఇంటికి పండ్ల మొక్కలు, పూల మొక్కలు పంపిణీ చేశారు. అనంతరం స్థానిక కస్తూర్బా గాంధీ పాఠశాలలో పిల్లలను ఉద్దేశించి నేటి బాలలే రేపటి పౌరులని, మీ బంగారు భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉందని, మీరు మంచిగా చదువుకోని మీ తల్లిదండ్రులకు పరిశుభ్రత గురించి అవగాహన కల్పిస్తూ అనారోగ్యానికి గురికాకుండా ఇంట్లో, ఇంటి ఆవరణలో పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని మీరు మీ కుటుంబ సభ్యులకు తల్లిదండ్రులకు తెలుపాలని సూచించారు.

# పులి చర్మం కేసులో ఆరుగురు నిందితుల అరెస్ట్



**భూపాలపల్లి, అక్టోబర్ 21, ప్రభాతవార్త**

చిరుతపులి చర్మంను విక్రయిస్తున్న ఆరుగురి నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ జే సురేందర్‌రెడ్డి తెలిపారు. పట్టణంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా పరిధిలో వన్య ప్రాణుల వేటను నిరోధించటం కోసం, వన్యప్రాణి సంరక్షణకు అటవీశాఖ సమన్వయంతో ఎస్పీ సురేందర్‌రెడ్డి ఆదేశాలతో కాటారం డీఎస్పీ రాంమోహన్‌రెడ్డి, మహాదేవ్‌పూర్ సీఐ కిరణ్, ఎస్‌ఐ ఎన్ రాజకుమార్ ఆద్వర్యంలో ప్రత్యేక బృందంను ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా కొంత మంది వ్యక్తులు చత్తీస్‌గడ్ రాష్ట్రంలోని పామేరు అటవీప్రాంతంలో ఒక చిరుతపులిని చంపి దాని చర్మం ఒలిచి మహారాష్ట్రకు అమ్మడం కోసం ప్రయత్నాలు చేస్తున్నారనే సమాచారంతో తనిఖీలు చేపట్టారు. మహాదేవ్‌పూర్ ప్రాంతంలో తనిఖీలు చేపట్టగా కొంత మందిని పట్టుకుని విచారించగా వారి బ్యాగ్ నుండి ఎండ బెట్టిన పులి చర్మం దొరికింది. ఇందుకు భాద్యులైన ఆరుగురిని విచారించగా చత్తీస్‌గడ్ రాష్ట్రంలోని పామేరు అటవీ ప్రాంతంలో ఉచ్చుపెట్టి పులి చర్మంను ఒలిచినట్లు నిందితులు అంగీకరించినట్లు తెలిపారు. ఇందుకు బాద్యులైన ఇరుప నాగేంద్రబాబు, పోలం వెంకటేష్, పరిసబోయిన రాజేష్, ఎర్రగట్ల శ్రీకాంత్, బుర్రి సాయికిరణ్, బొమ్మకంటి కిషోర్‌లను అరెస్ట్ చేసి వారి నుండి చిరుతపులి చర్మం, రెండు మోటారు సైకిల్స్, 5 సెల్‌ఫోన్స్, రూ. 3 వేల నగదును స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. పోలీస్, అటవీ శాఖ సమన్వయంతో అటవీ సంపదను రక్షించటంతో పాటు వన్యప్రాణులను కాపాడుటకు డ్రోన్ కెమెరాలను వినియోగిస్తున్నట్లు ఎస్పీ వెల్లడించారు. అటవీ సంపదను కొల్లగొట్టే వారిపై పీడీ యాక్ట్ నమోదు చేస్తామని, చిరుత పులి చర్మంను పట్టుకోవటంలో పని చేసిన మహాదేవ్‌పూర్ సీఐ కిరణ్, ఎస్‌ఐ రాజ్‌కుమార్, హెడ్‌కానిస్టేబుల్ రాజేందర్, కానిస్టేబుల్‌లు ధనుంజయ్, కిషన్, శ్యాం, కిరణ్, అన్వేష్‌లను ఎస్పీ సురేందర్‌రెడ్డి ఈ సందర్భంగా అభినందించారు. ఈ విలేకరుల సమావేశంలో కాటారం డీఎస్పీ రాంమోహన్‌రెడ్డి, అటవీ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక ప్రగతికి పటిష్టమైన చర్యలు

## జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

నిరుపేద మహిళల ఆర్థికప్రగతి పెంచేందుకు పక్కాప్రణాళిక రూపొందించాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ తన క్యాంపు కార్యాలయంలో పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా మహిళల ఆర్థిక ప్రగతి పెంచేందుకు జిల్లా గ్రామీణ అభివృద్ధి కార్యకలాపాలపై, హరితహారం పెన్షన్లు ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై సంబంధిత అధికారులతో సమగ్రంగా సమీక్షించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గంలోని పాలకుర్తి మండలంలో రూ.600, కొడకండ్లలో 300, దేవరుప్పులలో 500మంది నిరుపేద మహిళలను ఎంపికచేసి కుట్టుమిషన్ల శిక్షణ ఇప్పించాలన్నారు. కార్యక్రమానికి అన్ని సౌకర్యాలతో శిక్షణ కార్య క్రమాన్ని నిర్వహించేందుకు గాను పక్కా ఏర్పాట్లు చేయాలన్నారు. 50మంది చొప్పున బ్యాచ్‌లుగా చేసి కుట్టు మిషన్‌లపై శిక్షణ ఇప్పించేందుకు మాస్టర్ ట్రైనర్స్‌ను నియమించాలన్నారు. శిక్షణా కార్యక్రమంలో భోజన సౌకర్యం కల్పించాలన్నారు. హరితహారంపై సమీక్షిస్తూ లక్ష్యాలను పెంచుకుంటూ పోవాలని అందుకు తగిన విధంగా నర్సరీలలో మొక్కల లక్ష్యాలను కూడా పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. విత్తన బంతుల కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టాలన్నారు. స్మృతి వనాలు పల్లెప్రకృతి వనాలు పచ్చదనంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో కల్పించాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యాన్ని ముందుగా రైతులను సంప్రదించి అంచనా వేయాలని అందుకు తగినట్లుగా ఏర్పాట్లు చేసుకోవాలని, గన్నీబ్యాగులు అందుబాటులో ఉంచుకోవాలని కలెక్టర్‌సూచించారు. అలాగే పెన్షన్ల నివేదికను రూపొందించాలన్నారు. సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ అబ్దుల్‌హమీద్, డీఆర్‌డీవో జి.రాంరెడ్డి, జిల్లాపంచాయతీ అధికారి రంగాచారి, డీపీఎం తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి ఆత్మీయ సమ్మేళనం

## పాల్గొన్న మంత్రి కేటీఆర్, వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి

## కార్పోరేషన్ చైర్మన్‌లను ఘనంగా సన్మానించిన మంత్రి కేటీఆర్




**ప్రభాతవార్త, పోచమ్మమైదాన్**

తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ రంగం తర్వాత అత్యంత ప్రాముఖ్యత కలిగిన చేనేత రంగానికి సీఎం కేసీఆర్ అధిక ప్రాధాన్యతనిస్తూ, చేనేత కార్మికులకు అండగా ఉంటూ, చేనేత కార్మికుల సంక్షేమం కోసం నేతన్నకు చేయూత, చేనేత మిత్ర, చేనేత భీమా లాంటి ఇలా అనేక పథకాలను ప్రవేశపెట్టారని రాష్ట్ర చేనేత జౌళీ శాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. శుక్రవారం హైదరబాద్ ఇబ్రహీంపట్నంలో జరిగిన పద్మశాలీల ఆత్మీయ సమ్మేళనంలో చేనేత జౌళి శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు ముఖ్యఅతిథిగా హాజరైన ఈ సమ్మేళనంలో గ్రేటర్ వరంగల్ నగర మేయర్ మాజీ రాజ్యసభ సభ్యురాలు, గుండు సుధారాణి ప్రభాకర్ దంపతులు పాల్గొన్నారు. ఈ సమ్మేళనంలో ఇటీవల నూతనంగా నియమితులై పదవీ బాధ్యతలు స్వీకరించిన తెలంగాణ రాష్ట్ర హైండ్లూమ్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ చింతా ప్రభాకర్, తెలంగాణ రాష్ట్ర పవర్‌లూమ్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ చింతా ప్రభాకర్, తెలంగాణ రాష్ట్ర పవర్లూమ్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్‌చైర్మన్ గూడూరు ప్రవీణ్‌లను రాష్ట్ర చేనేత శాఖ మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలోని పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన నేతలకు మేయర్, ఎమ్మెల్సీ, వివిధ కార్పోరేషన్లకు చైర్మన్లుగా అవకాశం కల్పిస్తూ అధిక ప్రాధాన్యతనిచ్చారని తెలిపారు. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి ప్రభాకర్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్, రాష్ట్ర చేనేత మంత్రి కేటీఆర్ చేనేత కార్మికులకు అండగా ఉంటూ వారి సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెడుతూ చేనేత రంగాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తున్నారని ఆమె అన్నారు. అంతేకాకుండా వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ స్థానం బీసి జనరల్ అయినప్పటికీ మా పద్మశాలీ సామాజిక వర్గానికి ప్రాధాన్యతనివ్వాలన్న ఉద్దేశంతో పద్మశాలి మహిళలైన నాకు వరంగల్ మేయర్‌గా అవకాశం కల్పించడంతోపాటు, ఎల్ రమణకు కూడా ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని కోరారు. అంతేకాకుండా ఇటీవల తెలంగాణ రాష్ట్ర హైండ్లూమ్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్‌గా సిరిసిల్ల పట్టణానికి చెందిన గూడూరు ప్రవీణ్‌కు కూడా అవకాశం కల్పించారని గుండు సుధారాణి అన్నారు. ఇరువురు నేతలకు కార్పోరేషన్ చైర్మన్లుగా అవకాశం కల్పించిన సీఎం కేసీఆర్‌కు రాష్ట్ర చేనేత జౌళి శాఖ మంత్రి కేటీఆర్‌కు తెలంగాణ రాష్ట్రంలో పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన వారందరి తరుపున రాష్ట్రంలో చేనేత కార్మికులు వారి కుటుంబాల తరుపున హృదయపూర్వక దన్యవాదాలు, ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని గుండు సుధారాణి అన్నారు. ఈ సమ్మేళన కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎల్. రమణ, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు గుండు ప్రభాకర్‌తో పాటు పద్మశాలి నాయకులు, పద్మశాలి కులస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పోలీసు అమరవీరులకు తల వంచిన తుపాకి

## అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

## పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో కలెక్టర్, ఎస్పీ





**మహబూబాబాద్, అక్టోబర్ 21, ప్రభాతవార్త:**

ప్రజల రక్షణ కోసం అమరులైన పోలీస్ అమర వీరుల త్యాగాలు మరువలేనివని జిల్లా కలెక్టర్ కె. శశాంక, ఎస్పీ శరత్‌చంద్ర పవార్‌లు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో పోలీసు అమరవీరుల త్యాగాల స్మారక స్థూపాన్ని ఏర్పాటుచేసి పోలీసు సిబ్బంది గౌరవవందనం స్వీకరించి అనంతరం అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీసు త్యాగాలు మరువలేనివని అమరుల త్యాగాలు భావితరాలకు స్పూర్తిగా నిలుస్తుందని తెలిపారు. ప్రజా అవసరాల కోసం, రక్షణ కోసం ఏర్పడ్డ వ్యవస్థ పోలీసు వ్యవస్థ అని శాంతి భద్రతల పరిరక్షణతో పాటు దేశ అంతర్గత భద్రత, ప్రజల రక్షణ, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ ప్రతి సందర్భంలో పోలీసు వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. శాంతి భద్రతలు సక్రమంగా ఉంటే మారుమూల గ్రామాలకు అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. ఈ నెల 21 నుండి 31 వరకు జాతీయ సమైక్యత కోసం ప్రజలకు పోలీసులు చేరువయ్యేందుకు ప్రత్యేక కార్యక్రమం చేపడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు ఎం. డేవిడ్, అభిలాష అభినవ్, డిఎస్పీలు సదయ్య, రఘు, రమణబాబు, జనార్ధన్ రెడ్డి, సిఐలు నర్సయ్య, లాలు బాబు, పూర్ణచందర్, ఆర్ఐలు, సిఐలు, ఎస్సైలు, పోలీసు సిబ్బందులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ ఉద్యోగులకు ప్రశంసా పత్రాల అందజేత

**భూపాలపల్లి, అక్టోబర్ 21, ప్రభాతవార్త**

టిఎస్ ఆర్టీసీ భూపాలపల్లి డిపో మేనేజర్ డిఎన్ రాజన్ ఆధ్వర్యంలో ఆదర్శ ఉద్యోగుల అభినందన సభ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. టిఎస్ ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ ఇచ్చిన 100రోజుల ఛాలెంజ్, రాఖీ పండుగ ఛాలెంజ్, దసరా ఛాలెంజ్‌లలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రశంస పత్రాలు, బహుమతులను అందజేశారు. మిగతా ఉద్యోగులు అందరూ వీరిని ఆదర్శంగా తీసుకోవాలని డిపో మేనేజర్ రాజన్ ఉద్యోగులను కోరారు. అదేవిధంగా దీపావళి ఛాలెంజ్ మొదలయ్యిందని, ఈఛాలెంజ్‌లో విజేతలకు కూడా బహుమతులు అందించబడతాయని అన్నారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ రాజన్‌తో పాటు అసిస్టెంట్ డిపో మేనేజర్ జ్యోత్స్న, గ్యారేజీ ఇంచార్జ దత్తం, ఆర్టీసీ సెక్యూరిటీ బాపురెడ్డి, ఈడబ్ల్యూసీ మెంబర్‌లు వసుమతి, ఛక్రవర్తి, సేఫ్టీ వార్డన్ రవీందర్, డిపో సిఆర్‌సి చంద్రమౌళి, అవార్డు గ్రహీతలు, డిపో ఉద్యోగులు పాల్గొన్నారు.

